తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
18 ఆగస్టు 2026

# కూచారంలో కేజీబీవీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

- **పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం**
- **స్వయం సమృద్ధి వైపు ప్రభుత్వ అడుగులు**





**మనోహరాబాద్, ఆగస్టు18 (జనంసాక్షి):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం, రూ. 3. 25 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) భవనాన్ని, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి సోమవారం ప్రారంభించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలతో సమావేశమై సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు బాలిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం అనేక రకాల మౌలిక వసతులను కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు. ఏమైనా సౌకర్యాలు ఉంటే మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు.
పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి, వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పేదల పక్షపాతిగా పనిచేస్తోందని తెలిపారు.
మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఉపాధ్యాయుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు, కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఏమైనా వసతులపై తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
**ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ...** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అన్ని రకాల మౌలిక వసతులతో విద్యార్థినీ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని, క్రమశిక్షణగా మంచిగా చదువుకుని ఇటు జిల్లాతో పాటు గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...** కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణ కార్యక్రమం పూర్తికావడం సంతోషంగా ఉందన్నారు. కేజీబీవీల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఏపీసీలు, కోఆర్డినేటర్లు, డీఈఓ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# చేయూత పథకం కింద కొత్త పెన్షన్ల నమోదు ప్రక్రియ ప్రారంభం

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లాలో చేయూత పెన్షన్ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల నుంచి కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.
ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, డయాలసిస్ మరియు ఫైలేరియా బాధితులు కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.
కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అర్హులైన లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, కుటుంబ వివరాలు, అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాలు, ఇతర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.లబ్ధిదారుల దరఖాస్తులను సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు ,మున్సిపల్ కార్యాలయాల ద్వారా చేయూత పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందనీ ,దరఖాస్తుల పరిశీలన అనంతరం ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత అర్హత ప్రమాణాల ప్రకారం అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయబడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన పత్రాలతో తమకు సంబంధించిన మండల , మున్సిపల్ కార్యాలయాలలో సంప్రదించి కొత్త పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులు

- **ఫిర్యాదు దారుల నుండి 13 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు**



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 17 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 13 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 07, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 05, భార్యాభర్తల గొడవలు 01, స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం చర్యలు

- **బాధితులకు సత్వర న్యాయం అందించాలి**
- **ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలి**
- **జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



**మెదక్ బ్యూరో, ఆగస్టు 16(జనంసాక్షి):** ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు.ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, ప్రతి వినతిదారునికి వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం *మిగతా 16లో..*

# వెల్దుర్తి లో ప్రజావాణి.. హాజరుకాని అధికారులు



**వెల్దుర్తి ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొట్టడంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజావాణి కి రాణి అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అలాగే నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక దరఖాస్తు మాత్రమే రావడం గమన హారం.

# ప్రజావాణి ఫిర్యాదుల,ను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 17(జనంసాక్షి):** ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాల న్నారు.శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటిక ప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసే ప్రయత్నం

- పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన కేసీఆర్ ఈ పథకాలను అమలుచేసిండు
- యాప్‌ల పేరా రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది
- కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులుచెరిగిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి





**మెదక్ బ్యూరో, ఆగస్టు 17(జనంసాక్షి):** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఎంతోమంది కుటుంబాలకు అండగా నిలిచారని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి ఉపయోగపడుతున్న ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దుచేసే ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆరోపించారు. సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ ఎత్తున మెదక్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో రాస్తారకో, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సరైన అవగాహన లేకుండా ప్రజలతో చెలగాటమాడుతోందని పద్మాదేవేందర్ రెడ్డి మండిపడ్డారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ఈ పథకాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ హైకోర్టులో కేసు వేస్తే, ప్రభుత్వం తడిబట్ట వేసుకుని కూర్చున్నట్లుగా వ్యవహరిస్తూ సమస్యను పరిష్కరించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. అదేవిధంగా రైతులకు యూరియా అందించడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. యాప్‌ల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం మానుకుని, వారికి అవసరమైన ఎరువులను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తున్నాయని, వాటిని రద్దు చేయాలని చూస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని పద్మాదేవేందర్ రెడ్డి హెచ్చరించారు. పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాలను స్పష్టం చేయాలని, సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గంగా నరేందర్, మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గడ్డమీది క్రిష్ణా గౌడ్, న్యాయవాది జీవన్ రావు, మెదక్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్‌లు మామిండ్ల ఆంజనేయులు, మ్యాదరి దీపక్ కుమార్, సాయి, జుబేర్ అహ్మద్, మాయా గంగమణి మల్లేశం, రామాయంపేట బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ చరితలతో పాటు మెదక్, రామాయంపేట, పాపన్నపేట, నిజాంపేట, శంక రంపేట మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారావులతో పాటు నాయ కులు, కార్య కర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా కృష్ణవేణికి ప్రశంసా పత్రం



**చేర్యాల, ఆగస్టు 17 (జనంసాక్షి):** విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన చేర్యాల 11వ అంగన్‌వాడీ కేంద్రం టీచర్ తాటిపాముల కృష్ణవేణి జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగినిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. కృష్ణవేణిని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అభినందించారు.

# మృతిని కుటుంబానికి రాంపూర్ సర్పంచ్ సాయం



**చేర్యాల, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు బండ సాయిలు వ్యవసాయ పనులు చేస్తుండగా ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని సోమవారం రాంపూర్ గ్రామ సర్పంచ్ శెట్టె కొమురయ్య పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సర్పంచ్ ఆపదలో వారికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిమ్మ లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శెట్టె ఓజయ్య, బండారి అంజయ్య, బండ కనకయ్య, బండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్ ప్రభు మందిరం ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**సంగారెడ్డి, ఆగస్టు 17 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణంలోని మాణిక్య ప్రభు మందిరం ఆలయ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చీఫ్ అడ్వైజర్‌గా తోపాజి అనంత కిషన్, అధ్యక్షునిగా అమేటి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొవ్వూరు హనుమంతు, కోశాధికారిగా నాయి కోటి నాగరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్ గౌడ్, కొండాపురం జగన్ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పరమేశ్వర్ గౌడ్, గుండ్లపల్లి నరేష్ కుమార్, సహాయ కార్యదర్శులుగా నామ శ్రీనివాస్, అమేటి రాజేంద్ర ప్రసాద్,గౌరవ అధ్యక్షులుగా ఆమేటి మహేందర్, సలహాదారులుగా మిఠాయి నారాయణ, ఆమెటి ప్రభులింగం, కొంపల్లి విద్యాసాగర్, పంపాటి కృష్ణ మూర్తి, ప్రహ్లాద్, అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా సురేష్, బలవంతరావు, ర్యాకల సంతోష్ కుమార్, కాంశెట్టి శంకర్, శంకర్, వెంకట్, మధు, పెంటయ్య, అనుముల సంతోష్, జూలూరి తిరుమలేష్ శేఖర్ ఎన్నికయ్యారు.

నూతన అధ్యక్షుడు ఆమెటి కృష్ణ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో కృషి చేస్తారని చెప్పారు.

# కుసంగి గ్రామంలో ఘనంగా వనమహోత్సవం



**టేక్మాల్, ఆగస్ట్ 17 (జనంసాక్షి):** కుసంగి గ్రామంలో సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సంగమేశ్వర్ గౌడ్ అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే విరివిగా మొక్కలు నాటాలని, ఇంటి ఆవరణలు, పొలాల గెట్లు, చెరువు కట్టలపై మొక్కలు పెంచాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అవి బతికేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య, నారాయణ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోల్ ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు..

**పెద్ద శంకరంపేట, ఆగస్టు17(జనంసాక్షి):** శ్రావణమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని మండల పరిధిలోని కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సమీపంలోని కోనేటిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి స్వయంభు లింగంగా వెలసిన శివలింగానికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పేట శివారులోని గురుపాదగుట్ట శివాలయంలో గొట్టిముక్కుల లోని ఆత్మ లింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఆలయాల వద్ద భక్తులందరికీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

# బీజేపీ పోరాటం ఫలించింది.. ఎంపీ రఘునందన్‌రావు చొరవకు అభినందనలు

- ప్రమాదాలకు చెక్.. వై జంక్షన్ పూర్తిస్థాయి మూసివేత



**రామాయంపేట,ఆగస్టు 17 (జనంసాక్షి):** రామాయంపేట నేషనల్ హైవే-44పై వై జంక్షన్ వద్ద వరుసగా జరుగుతున్న ప్రమాదాల నివారణకు కీలక చర్యలు చేపట్టారు. ప్రమాదాల నివారణలో భాగంగా వై జంక్షన్‌ను పూర్తిస్థాయిలో మూసివేయడంపై బీజేపీ రామాయంపేట నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా జంక్షన్ వద్ద ప్రమాదాలను నివారించేందుకు బీజేపీ ఆధ్వర్యంలో అధికారులకు పలుమార్లు వినతులు అందజేసి, జంక్షన్ మూసివేతతో పాటు శాశ్వత భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ సమస్యను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు ప్రత్యేకంగా దృష్టిలోకి తీసుకుని నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఎంపీ చొరవతో అధికారులు స్పందించి వై జంక్షన్‌ను పూర్తిగా మూసివేయడం ప్రజల భద్రతకు కీలక చర్యగా పేర్కొన్నారు. బీజేపీ చేసిన సుదీర్ఘ పోరాటానికి ఇది విజయమని నాయకులు అన్నారు. నేషనల్ హైవేపై ప్రజల భద్రతకు అవసరమైన శాశ్వత చర్యలను కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజల ప్రాణాలే ప్రథమం.. ప్రమాదాల నివారణే బీజేపీ లక్ష్యం అని స్పష్టం చేశారు.

# కోహెడ ప్రజావాణిలో ధరఖాస్తుల వెల్లువ



**కోహెడ, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మొత్తం 20 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ క్రిష్ణయ్య తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన మొత్తం 20 అప్లికేషన్లలో తహసీల్దార్ కు సంబంధించిన 8, ఎంపీడీవో సంబంధించినవి 7, ఏపీవో ఒక సంబంధించిన 2, ఎంపీఓ సంబంధించినవి 2, అలాగే విద్యుత్‌శాఖ ఒక్క దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

- **ఆలయాల వద్ద భక్తుల సందడి**





**మెదక్ టౌన్, ఆగష్టు 17 (జనంసాక్షి):** నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ పట్టణంలో వేడుకలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే పట్టణంలోని నాగదేవత ఆలయాలు, పుట్టల వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు, పసుపు, కుంకుమ, పూలతో నాగదేవతకు నైవేద్యాలు సమర్పించారు.

భక్తులు నాగదేవతకు పాలుపోసి మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. నాగులచవితి సందర్భంగా చిన్నారులు, మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పుట్టల వద్ద భక్తులు దీపాలు వెలిగించి నాగదేవతకు పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. పలువురు భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలను సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. నాగులచవితి పర్వదినంతో మెదక్ పట్టణంలో భక్తి, సంప్రదాయం, ఆధ్యాత్మికత కలగలిసిన వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని నాగదేవత ఆశీస్సులు కోరుకున్నారు.

# భారీ వర్షాల కోసం శివుడికి ప్రత్యేక పూజలు

- **శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం**



**నర్సాపూర్, ఆగష్టు 17 (జనంసాక్షి):** నాగపంచమి పర్వదినం సోమవారం రావడంతో నర్సాపూర్ పట్టణంలోని శివాలయంలో భారీ వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో శివాలయ ప్రధాన అర్చకుడు శ్రీ వీరప్ప గురుస్వామి సహకారంతో పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం 11 గుమ్మడికాయలు, 11 కొబ్బరికాయలు, 11 నిమ్మకాయలతో శివునికి ప్రత్యేక పూజలు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి పంటలు బాగా పండాలని, రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శివాలయానికి దర్శనానికి వచ్చిన భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుమ్మడిదల మండలంలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల

**గుమ్మడిదల,ఆగష్టు 17(జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)-2026 కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితాను సోమవారం విడుదల చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

ముసాయిదా ఓటరు జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు (BLO) వద్ద ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఓటర్లు జాబితాలో తమ పేరు,వయస్సు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ముసాయిదా జాబితాలో పేరు నమోదు కాకపోయినా, పేరులో లేదా ఇతర వివరాల్లో తప్పులు ఉన్నా, అర్హత లేని వ్యక్తుల పేర్లు నమోదై ఉన్నా సంబంధిత అధికారులు వద్ద క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఇందుకు సెప్టెంబర్ 16, 2026లోపు దరఖాస్తు చేయాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఉండేందుకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణిలో రెండు దరఖాస్తులు...



**పెద్ద శంకరంపేట, ఆగష్టు17 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో క్రాంతికుమార్ తాసిల్దార్ నారాయణులు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన మండల అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సంగారెడ్డి, ఆగష్టు 17(జనంసాక్షి):**
సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని ఈ నెల 18న సంగారెడ్డి కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా 18 న ఉదయం 10:30 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## రామచంద్రపురంలో
# నాగుల పంచమి వేడుకలు



**రామచంద్రాపురం, ఆగష్టు 17 (జనంసాక్షి):** నాగుల పంచమి సందర్భంగా ఓల్డ్ రామచంద్రాపురంలోని నాగులమ్మ ఆలయంలో మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవత పుట్టలో పాలు పోసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు.

**భారతీనగర్ డివిజన్ పరిధిలో :** నాగుల పంచమి సందర్భంగా భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి రామచంద్రరెడ్డినగర్ లోని నాగులపుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించారు.

# వర్షపు నీటి సంరక్షణ వ్యాస రచనలో ప్రథమ ర్యాంక్ సాధించిన విద్యార్థికి బహుమతి అందజేత



**సదాశివపేట ఆగష్టు 17(జనంసాక్షి):** పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణస్థాయి వ్యాస రచన పోటీలో జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 10వ తరగతి విద్యార్థిని ఎం. నిత్య ప్రథమ ర్యాంక్ సాధించింది. "వర్షపు నీటి సంరక్షణ" అంశంపై నిర్వహించిన ఈ పోటీలో విజేతగా నిలిచిన నిత్యకు మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, కమిషనర్ శివాజీ, పురపాలక సంఘ సభ్యులు మొదటి బహుమతిని అందజేశారు. విద్యార్థిని నిత్యను పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి

- **బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో**
- **ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన**

**కోహెడ, ఆగష్టు 17 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ కోహెడ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ప్రవేశపెట్టిన పలు పథకాలను నిర్వీర్యం చేస్తూ వాటిని తీసివేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిద్దిపేట ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మాజీ మంత్రి హరీష్ రావు ఇచ్చిన పిలుపు మేరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. పలు పథకాలను బంద్ చేసేకుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. పేద కుటుంబాలకు ఆడపిల్ల పెళ్లి అనేది పెద్ద ఆర్థిక భారంగా మారకూడదని, ఆత్మగౌరవంతో వివాహం జరగాలనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారని వారు గుర్తుచేశారు. ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను బంద్ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఈ పథకాలను బంద్ చేస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య, మాజీ వైస్ఎంపీపీ తడకల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, బిఆర్ఎస్ నాయకులు భీమ్ రెడ్డి రాజారెడ్డి, అబ్దుల్ రహీం, కృష్ణమూర్తి, మైసంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పోలవేణి కుమారస్వామి, తిప్పారపు నాగరాజు, గవ్వ కిషన్ రెడ్డి, మంద సురేష్, జాలిగం శంకర్, పిల్లి సంపత్, బబ్బురు శ్రీనివాస్ గౌడ్, అనబోయిన బిక్షపతి, గుండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుతారి కనకయ్య, మైసంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మి,ఇప్ప వెంకటేశ్వర్లు, యామ రాజు, చుంచు శ్రీనివాస్, చిట్యాల సుమన్, గుండారెడ్డిపల్లి సర్పంచ్ పిల్లి బాబు, వజ్జ పల్లి శ్రీనివాస్, ఆరే జగదీష్,గాలిపెల్లి బాబు, తిప్పరవేణ భాస్కర్, తాటిపాముల తిరుపతి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ల పంపిణీ




**సదాశివపేట, ఆగష్టు 17(జనంసాక్షి):**
బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సదాశివపేట కేజీబీవీ పాఠశాలలో సోమవారం రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సమన్వయకర్త పల్లవి ఆధ్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్ బ్యాంకు ద్వారా 3,000 ప్యాడ్లను పంపిణీ చేశారు. రుతుక్రమం సహజమైన ప్రక్రియ అని, అపోహలు, భయాలు, సిగ్గు భావనలకు తావివ్వకూడదని ఆమె సూచించారు. బాలికల ఆరోగ్యం, విద్య, భద్రత, సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ చంద్రకళ, కౌన్సిలర్ నాగుల మణెమ్మ, కేజీబీవీ ఎస్‌వో లలిత, వైద్యాధికారి, జెండర్ స్పెషలిస్ట్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 7 దరఖాస్తులు: ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ

**శివ్వంపేట, ఆగస్ట్ 17 (జనంసాక్షి):** ఎక్కడి సమస్యలు అక్కడనే పరిష్కరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మండల స్థాయి ప్రజావాణికి దరఖాస్తుదారుల నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన శివంపేట ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి 7 దరఖాస్తులు వచ్చినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. మొత్తం ఏడు దరఖాస్తులలో శివంపేట నుంచి దంపుయార్డ్‌కు స్థలం కావాలని, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి స్థలం కావాలని స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ దరఖాస్తు చేశారు. తమ భూమిని కబ్జాకు యత్నిస్తున్నారని, తమ భూ సమస్యను పరిష్కరించాలని దొంతి నుంచి చుక్క రాణి, చుక్క శ్రీనివాస్ దంపతులు దరఖాస్తు అందించారు. భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని శివంపేట నుంచి మరో దరఖాస్తు వచ్చింది. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని శివంపేట నుంచి దరఖాస్తు అందజేశారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్లైన మార్చాలని శివంపేట నుంచి దరఖాస్తు చేశారు. తమ కుమారులు, కుమార్తెలు తనను పట్టించుకోవడంలేదని తనకు జీవనం భారంగా మారిందని మండల పరిధిలోని నవాబుపేట నుంచి మహబూబ్ దరఖాస్తు అందజేశారు. వచ్చిన దరఖాస్తులను వెను వెంటనే ఆన్లైన్ చేసి దరఖాస్తుదారులకు రసీదు పత్రాలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఇదిలా ఉండగా శివంపేటలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండలస్థాయి అధికారులు కచ్చితంగా హాజరు కావాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ నుంచి డాక్టర్ కు బదులు కిందిస్థాయి అధికారిని, పంపించగా, పంచాయతీరాజ్ నుంచి కూడా ఏఈ లేకపోవడం, ఇన్చార్జి ఏఈ రాకపోవడంతో వారి అసిస్టెంట్ పంపించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ కోర్టు కేసుపై వెళ్లగా, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు సెలవుల్లో ఉన్నారు. మిగతా అన్ని శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.



## టేక్మాల్‌లో ప్రజావాణి



**టేక్మాల్, ఆగస్ట్ 17(జనంసాక్షి):** టేక్మాల్ మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజలు భూ సమస్యలు, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, పింఛన్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తులసి రామ్, ఎంపీడీవో సత్యనారాయణ, వ్యవసాయ అధికారి రాంప్రసాద్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు...



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 17 (జనంసాక్షి):** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పెద్ద శంకరంపేట మండలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుండి మహిళలు చిన్నారులు భక్తులు ఆయా ఆలయాలలో.. పుట్టల వద్దకు చేరుకొని పసుపు కుంకుమలతో ప్రత్యేకంగా అలంకరించి పాలు పండ్లు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా పెద్ద శంకరంపేటలోని ఆలయాలు భక్తులతో కిట కిటలాడడంతో పండుగ వాతావరణం నెలకొంది.

## అన్యాక్రాంతమైన మిగులు భూమిని గ్రామపంచాయతీకి అప్పగించాలి

- సిద్దిపేట ఆర్డీఓకు సీపీఐ ఆధ్వర్యంలో వినతి



**సిద్దిపేట బ్యూరో, ఆగస్టు 17(జనంసాక్షి):** కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 752లో ఉన్న సుమారు రెండు ఎకరాల మిగులు ప్రభుత్వ భూమిని గ్రామ ప్రజల అవసరాల కోసం సర్వే చేసి గ్రామపంచాయతీకి అప్పగించాలని సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ ప్రజలు సిద్దిపేట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) పి.సదానందంకు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 752లో వేములవాడ వెంకటేశ్ వద్ద బుడిగే శంకరయ్య కొనుగోలు చేసిన భూమిని మినహాయించగా సుమారు రెండు ఎకరాల మిగులు భూమి ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ భూములు అందుబాటులో లేని నేపథ్యంలో ఈ భూమిని సబ్‌స్టేషన్, నర్సరీ యార్డు తదితర ప్రజా అవసరాల కోసం కేటాయించాలని కోరారు. అధికారులు సర్వే నంబర్ 752పై సమగ్ర విచారణ, భూ సర్వే నిర్వహించి మిగులు భూమిని గుర్తించి గ్రామపంచాయతీకి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భూమి కబ్జాలో ఉన్న వ్యక్తులపై విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కొమురవెల్లి మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, మండల సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య గౌడ్, గ్రామ శాఖ కార్యదర్శి ఆత్మూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నంబర్ 6 అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్

**గుమ్మడిదల, ఆగస్టు17(జనంసాక్షి):** గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక ప్రాంత పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు జీవో నంబర్ 6ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలకు వినతిపత్రాలు అందజేశారు. బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని హెటిరో డ్రగ్స్ లిమిటెడ్, గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్, క్లారియంట్ కెమికల్స్, కెమిప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు జీవో నంబర్ 6 ద్వారా కల్పించాల్సిన ప్రయోజనాలను అమలు చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో అమలుపై స్పష్టమైన చర్యలు తీసుకుని, అన్ని పరిశ్రమల్లోని కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు కూడా జీవో నంబర్ 6ను అమలు చేసి కార్మికులకు చట్టబద్ధమైన ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీధర్‌రావు, కమ్మరి రవీందర్ చారి ఆధ్వర్యంలో కార్మికులు పాల్గొన్నారు. జీవో నంబర్ 6 పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని సీఐటీయూ నాయకులు తెలిపారు.





## నందిమల్ల గ్రామానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన డిసిసి జిల్లా కార్యదర్శి రమేష్



**అమరచింత, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండలంలోని నందిమల్ల గ్రామ రహదారి తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం. టాడి టాపర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు మండల కేంద్రంలోని నందిమల్ల గ్రామ బీటీ రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 40 లక్షల రూపాయలతో సోమవారం పనులను ప్రారంభించిన డిసిసి జిల్లా కార్యదర్శి రమేష్ ముదిరాజ్ , మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిలో ముందుకు వెళుతుంది. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు రాజేందర్ రెడ్డి అమరచింత పట్టణ అధ్యక్షులు రవికాంత్, మాజీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జింక రవి యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంత్ నాయక్ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డి.శ్రీధర్ రెడ్డి , గ్రామ పెద్దలు డాక్టర్ రాజు,గణేష్ గౌడ్, డి శ్రీనివాస్ రెడ్డి టి.రాములు, యం.మునెప్ప ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, పి.మనివర్ధన్ రెడ్డి కె.వెంకటేష్, చిన్న ఆశన్న ,నర్సింహా , కె.బాలరాజ్ ,నాగేష్ బండి చిన్నయ్య, బండి గోవిందు, పెద్ద శ్రీనివాస్ రెడ్డి గారు, మునెప్ప, దొంకం అంజి, ఆంజనేయులు,బండి బీమన్న,బండి శ్రీధర్ ,బండి నాగరాజు నల్లన్న , సీపురం శివ వీరేష్ గౌడ్ , నరేష్ యాదవ్ పురుషోత్తం చిన్న గారు, ప్రదీప్ రెడ్డి, మైను, నందిమల్ల గ్రామప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధిష్టానం దేశంలోని దళితులకు క్షమాపణలు చెప్పాలి

- మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిబాబా



**అల్లాదుర్గం, ఆగస్టు 17 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను శుద్ధిచేసిన చర్య దేశంలోని ప్రతి దళితుడికి అవమానకరమని బిజెపి అధిష్టానం దేశంలోని దళితులందరికి క్షమాపణ చెప్పాలని అల్లాదుర్గం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బేగరి సాయిబాబా డిమాండ్ చేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన మల్లీ కార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవిలో ఉన్నారని ఆయన ఉత్తరా ఖండ్ లోని హల్ద్వానిలో ఆగస్టు 8న జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే గారు ప్రసంగించారు. అనంతరం ఆ వేదికను బిజెపి అనుబంధ సంస్థ అయిన (శ్రీరామ్ సేన) శుద్ధిచేసిన ఈ చర్య రాజ్యాంగ స్ఫూర్తికి ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అన్నారు. బిజెపి అధిష్టానం దేశ దళితులందరికి క్షమాపణ చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు.

## పండగ పూట విషాదం

- పాము కాటుకు గురై వ్యక్తి మృతి



**పుల్కల్,ఆగస్టు 17(జనంసాక్షి):** నాగుల పంచమి పండగ రోజున విషాద ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. పాము కాటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందాడు.ఆత్మకూరు గ్రామానికి చెందిన దాసరి రుక్మయ్య(58),పుల్కల్ మండలంలోని పోచారం గ్రామంలో అదే గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి జామ తోటను గత ఐదు సంవత్సరాలుగా కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పక్కనే ఉన్న వ్యవసాయ భూమిలో వేసిన బెండకాయలను తీస్తున్న క్రమంలో ఎడమ కాలుకు పాము కాటు వేయడంతో రుక్మయ్య స్పృహ కోల్పోయి పడిపోయాడు.రుక్మయ్య భార్య 108కు సమాచారం అందించడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రుక్మయ్య ను పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడన్నారు.రుక్మయ్య మృతి తో ఆత్మకూరు,పోచారం గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.మృతుడి కుమారుడు దాసరి బాలరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## తన పోషణ చూడటం లేదని బాధితుడీ ఆవేదన

• ప్రజావాణిలో ఫిర్యాదు



శివ్వంపేట, ఆగస్టు 17 (జనంసాక్షి): శివ్వంపేట మండలం నవాబుపేట గ్రామానికి చెందిన మహబూబ్ బేగ్‌కు 7 మంది కుమారులు, 5 మంది బిడ్డలు సంతానం ఉన్నారని, వారందరికీ వివాహం జరిపించనని, తెలియ జేస్తూ, తనను ఎవ్వరూ పట్టించుకోపోవడం జీవణం భారంగా మారిందని వాపోతు సోమవారం శివ్వంపేట ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు ఇచ్చాడు. మాహబూబ్ బేగ్ భార్య 5 క్రితమే చనిపోయిందన్నాడు. అప్పటి నుంచి నా యొక్క బాగోగులు ఎవరు చూడడం లేదని, కనీసం తిండి కూడా పెట్టడం లేదని వాపోయాడు. ఇప్పటీ వరకు నాకు జీవనోపాధి గా బర్రెలు మేపుకుంటూ వుండేవాడినని, కానీ నా కుమారులు, కుమార్తెలు ఆ బర్రెలను అమ్మి వారందరు డబ్బులు పంచుకున్నారన్నాడు. నేను ఉన్న పాత ఇల్లు కూలిపోయింది. నాకు ఉండటానికి ఇల్లు లేదు. తినడానికి తిండిలేదని నేను ఎన్నిసార్లు వారికీ చెప్పిన ఎవ్వరూ పట్టించుకోవడం లేదని తెలిపారు. దీనిపై నేను పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోనడం నేను చచ్చి పోవాలనుకుంటున్నాను. కాబట్టి మరైనా నాకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నానని ప్రజావాణిలో అధికారులను మహబూబ్ బేగ్ వేడుకున్నాడు.

## ప్రజావాణికి ఆరు దరఖాస్తులు



అల్లాదుర్గం, ఆగస్టు 17 (జనంసాక్షి): అల్లాదుర్గం మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలనుండి ఆరు దరఖాస్తులు వచ్చాయని మండల అభివృద్ధి అధికారి వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు. వాటిలో విద్యుత్ శాఖకు సంబంధించినవి మూడు ఇరిగేషన్, పెన్షన్, హౌసింగ్ లకు సంబంధించిన మూడు దరఖాస్తు వచ్చి నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ మల్లయ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ప్రజావాణిలో 39 వినతులు స్వీకరణ... అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి, ఆగస్టు 17 (జనంసాక్షి): ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని సత్వరమే పరిష్క రించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్, పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు లపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్క రించాలన్నారు. జిల్లాలో మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాల లో నిర్వ హిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి ప్రజావాణిలో జిల్లావ్యాప్తంగా మొత్తం 56 ఫిర్యాదులు, వినతులు అందాయని తెలిపారు. వీటి లో కలెక్టరేట్‌లో 39, సంగారెడ్డి డివిజన్‌లో 10, జహీరాబాద్ డివిజన్‌లో 04, నారాయణఖేడ్ డివి జన్‌లో 02, వినతులు అందగా, అందోల్ డివిజన్ లో ఒక్క ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. అందిన వినతులు ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు,



పంచాయతీరాజ్ కాలుష్య నియంత్రణ మండలి, సంక్షేమ శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం బాధ్యత వహించాలి

• మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



పాపన్నపేట, ఆగస్టు 17 (జనంసాక్షి): ఆర్అండ్‌బి శాఖ నిర్లక్ష్యమే పాపన్నపేట గ్రామపంచాయతీ కారోబార్ ఆకుల కృష్ణ మరణానికి కారణమైందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఆరోపించారు. ఇటీవల యూసుఫ్ పేట గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో మరణిం చిన కృష్ణ కుటుంబ సభ్యులను సోమవారం పాపన్నపేటలో పరామర్శించి ఓదార్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ .. మెదక్ నుండి పాపన్నపేటకి వెళ్లే ప్రధాన రహదారి పలు ప్రాంతాల్లో గుంతల మయమైందన్నారు. ఈ గుంతలతో ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈప్రమాదానికి ప్రభు త్వం బాధ్యత వహించి కృష్ణ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వా లని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా భారాస నాయకులు పోతేదార్ మల్లన్న, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మహి పాల్, ఏడుపాయల మాజీ డైరెక్టర్లు కిషన్ రెడ్డి,కుమ్మరి పోచయ్య, నాయకులు టప్ప రాములు, కొండ రాములు తది తరులు ఉన్నారు.

## లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించండి

• "ప్రజావాణి"కి ఫిర్యాదు చేసిన కాలనీవాసులు



న్యాల్‌కల్, ఆగస్టు 17 (జనంసాక్షి): మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని బీసి, మాణిక్ నగర్ కాలనీల్లో గత కొంతకాలంగా లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యతో వివిధ అవసరాల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తుందని కాలనీలకు చెందిన పలువురు "ప్రజావాణి"కి ఫిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశం మేర కు సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ షాగుఫ్తా ఇర్ఫత్ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహించిన "ప్రజా వాణి" కార్యక్రమానికి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 3 దరఖాస్తులు "ప్రజావాణి"కి ఫిర్యాదు చేశారని ఎంపీడీఓ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ, విద్య, ఆరోగ్యం, వివిధ శాఖలకు చెందిన ఇంజనీరింగ్ శాఖాధికారులు, ఉపాధి హామీ, విద్యుత్, అంగన్వాడి, ఐకెపి, తదితర శాఖలకు చెందిన అధికారులు "ప్రజావాణి"కి హాజరయ్యారు.

## వరి విత్తనాల సాగు రైతులకు బోనస్..

• ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి
• మండల వ్యవసాయ అధికారి దీపిక



నర్సాపూర్, ఆగస్టు 17 (జనంసాక్షి): ప్రభుత్వం సిఫారసు చేసిన ఏడు రకాల వరి విత్తనాలను సాగు చేసిన రైతులు బోనస్ పొందేందుకు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారిణి ఎం.దీపిక సూచించారు. ప్రభుత్వం సిఫారసు చేసిన BPT-5204 (సాంబ మసూరి), KNM-1638, KNM-7715, జై శ్రీరామ్, HMT, WGL-44, RNR-15048 (తెలంగాణ సోనా) రకాల వరి విత్తనాలను సాగు చేసిన రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులు సొంత విత్తనాలను ఉపయోగించినా, పరి శోధనా స్థానాల నుంచి విత్తనాలు కొనుగోలు చేసినా సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కావున పై రకాల వరి విత్తనాలను సాగుచేసిన రైతులందరూ బోనస్ పొందేందుకు వీలుగా తమ వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి ఎం.దీపిక కోరారు.

## పాలిటెక్నిక్‌లను 'శక్తి'లో విలీనం చేయొద్దు

• ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ అర్జున్ సాతర్ల


వనపర్తి బ్యూరో, ఆగస్టు17 (జనంసాక్షి): తెలంగాణలో 70 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) వనపర్తి శాఖ ఆధ్వర్యంలో శివాజీ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ, ఐటీఐలు, ఏటీఐలు, లేబర్ డిపార్ట్‌మెంట్, పాలిటెక్నిక్ కళాశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి 'శక్తి' (యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ) పరిధిలోకి తీసుకురావాలనే ప్రతిపాదనపై ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య సాధారణ స్కిల్ ట్రైనింగ్ వ్యవస్థ కాదని, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులను తయారు చేసే ప్రత్యేక సాంకేతిక విద్యా వ్యవస్థ అని తెలిపారు. డిప్లొమా విద్యార్థులు జూనియర్ ఇంజనీర్లు, సైట్ సూపర్‌వైజర్లు, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది తదితర సాంకేతిక ఉద్యోగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పేద, దిగువ మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందించే ప్రధాన వ్యవస్థ పాలిటెక్నిక్ కళాశాలలేనని అన్నారు. డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఉన్నత విద్యలో కొనసాగేందుకు లాటరల్ ఎంట్రీ వంటి అవకాశాలు ఉన్నాయని, ఈ వ్యవస్థను బలహీనపరిచే నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్‌లను నిర్వీర్యం చేయకుండా వాటి ల్యాబ్‌లు, మౌలిక వసతులు, బోధనా సిబ్బంది, పరిశ్రమలతో అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే స్కిల్ యూనివర్సిటీతో పాలిటెక్నిక్ కళాశాలలు అవగాహన



ఒప్పందాల ద్వారా కలిసి పనిచేసే విధానాన్ని రూపొందించాలని సూచించారు. పాలిటెక్నిక్‌లను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగిస్తూ, అదనపు నిధులు కేటాయించి ఆధునిక ల్యాబ్‌లు, పరికరాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణను పెంచాలని డిమాండ్ చేశారు. "పాలిటెక్నిక్ విద్య తెలంగాణలోని పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ కలలను సాకారం చేసే మార్గం. ఈ వ్యవస్థను బలహీనపరిస్తే వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుంది. విద్యా వ్యవస్థను మార్చే ముందు విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగ సంఘాలు, సాంకేతిక విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించాలి" అని అర్జున్ సాతర్ల అన్నారు. పేద, దిగువ మధ్యతరగతి విద్యార్థుల ఇంజనీరింగ్ కలలను కాపాడేందుకు పాలిటెక్నిక్‌లను 'శక్తి' కింద విలీనం చేసే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్ కన్వీనర్ జ్ఞానేశ్వర్, తేజ, కృష్ణ, గిరిధర్, రాంచరణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుభీమాను రైతు ధీమాగా కొనసాగించాలి

• రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మైసయ్య యాదవ్



శివ్వంపేట, ఆగస్టు 17 (జనంసాక్షి): రైతు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించిన రైతు బీమా పథకాన్ని ఎలాంటి విరామం లేకుండా కొనసాగించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు బీమా పథకం ద్వారా రైతు కుటుంబా లకు అండగా నిలిచే 5లక్షల రూపాయల, భీమా రక్షణ ను కొనసాగించడం అత్యవసర మన్నారు. రైతు కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మరణిస్తే, ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు ఇది ఒక హితోదిక సాయంగా ఉంటుందన్నారు. అలాగే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రైతు కుటుంబాలకు రైతుభీమా ఆకుటుంబానికి ఎంతో కీలకమైన భరోసా కల్పిస్తుందని మైసయ్య యాదవ్ తెలిపారు. అయితే 2025 26 సంవత్సరానికి సంబంధించిన రైతుభీమా కాల పరిమితి ముగిసిన నేపథ్యంలో 2026 27 సంవత్సరానికి బీమా పథకం కొనసాగించడంపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని మైసయ్య ప్రభుత్వాన్ని కోరారు.

# యాదగిరిగుట్టకు నర్సాపూర్ నుంచి ఆర్టీసీ బస్సు

- కొత్త సర్వీసును ప్రారంభించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి




**నర్సాపూర్, ఆగస్టు 17 (జనం సాక్షి):** నర్సాపూర్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం నర్సాపూర్ నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి నూతన బస్సు సర్వీసును సోమవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నుంచి వెల్దుర్తి, తూప్రాన్, గజ్వేల్ మీదుగా యాదగిరిగుట్ట వరకు బస్సు సర్వీసు కొనసాగనుంది. దీంతో నియోజకవర్గ ప్రజలు యాదగిరి గుట్టకు నేరుగా, సౌకర్యవంతంగా ప్రయాణించే అవకాశం కలిగింది. ముఖ్యంగా యాదగిరిగుట్టకు వెళ్లే భక్తులు, వృద్ధులు, మహిళలకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# జగదేవ్ పూర్ పోలీస్ స్టేషన్లో తనిఖీ చేస్తున్న ఏసీపీ నర్సింలు

- జగదేవ్ పూర్ పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన ఏసిపి

**జగదేవ్‌పూర్ ఆగస్టు 17 (జనంసాక్షి):** జగదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం గజ్వేల్ ఏసీపీ నర్సింలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, రిజిస్టర్లు, అబాండెడ్ వాహనాలు, స్టేషన్ పరిసరాలు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేషన్‌లోని వివిధ వర్టికల్స్‌కు సంబంధించిన సిబ్బంది తమకు కేటాయించిన విధుల పట్ల శ్రద్ధ,



బాధ్యతతో వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ పెండింగ్ కేసుల దర్యాప్తులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, ఎస్ఐ కృష్ణ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

- ప్రతి గ్రామం నుంచి గౌడ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి
- కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని)



**కొల్చారం, ఆగస్టు 17 (జనంసాక్షి):** హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై కౌండిన్య ఆరాధ్యుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) తెలిపారు.

ఈ చారిత్రక కార్యక్రమానికి కొల్చారం మండలంలోని ప్రతి గ్రామం నుంచి గౌడ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు భాగస్వాములు కావాలని వెంకట్ గౌడ్(గజిని) కోరారు.

# ఆత్మకూరులో BRS ధర్నా

- పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంక్షేమ పథకాలను వెంటనే కొనసాగించాలని డిమాండ్



**ఆత్మకూరు, ఆగస్టు17(జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అమలు చేయాలని BRS నాయకులు సోమవారం ఆత్మకూరులో ధర్నా చేపట్టారు. దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద జరిగిన ఈ నిరసనకు BRS మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వీరేశలింగం, మండ్ల రామకృష్ణ, లక్ష్మీకాంత్ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో హైకోర్టు నాలుగు సార్లు గడువు ఇచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం అనుమానాస్పదంగా ఉందన్నారు. పథకాలను రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో ఎండి రియాజ్ ఆంజనేయులు రాజ్ కిరణ్ రవీందర్ ,బి చెన్నయ్య అరె శీను జానకి రాముడు కోటేష్ జాంగిర్ వేణుగోపాల్ రెడ్డి కురుమూర్తి ,బాలరాజు ఫర్టిలైజర్ మల్లేష్ వేణుగోపాల్ రెడ్డి, జానకిరాముడు, బాలరాజ్, కోటేష్, ఎండి షరీఫ్, మల్లేష్, అంజి, గోపాల్ రెడ్డి, రమేష్, శ్రీరాములు, డ్రైవర్ ఎండి ఖాజా తదితరులు పాల్గొన్నారు

# ధన్వాడ మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా భీమయ్య ఉపాధ్యక్షుడిగా బోయ నగేష్ ప్రధాన కార్యదర్శిగా అనిత



**ధన్వాడ, ఆగస్టు 17 (జనంసాక్షి):**
ధన్వాడ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా కొండాపూర్ గ్రామ సర్పంచ్ భీమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా యన్మోనిపల్లి గ్రామ సర్పంచ్ బోయ నగేష్, ప్రధాన కార్యదర్శిగా బుడ్డమర్రి తండా సర్పంచ్ అనిత, కార్యదర్శిగా నీల్లా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మండలంలోని సర్పంచులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఎంప్లాయిమెంట్ పోర్టల్(MESIC) ఎంతో ఉపయోగం

- పోర్టల్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి వివేక వెంకటస్వామి
- కూచారంలో కేజీబీవీ కాలేజీని ప్రారంభించిన మంత్రి



**తూప్రాన్, ఆగస్టు 17(జనంసాక్షి):** నిరుద్యోగ యువతకు మెదక్ ఎంప్లాయిమెంట్ స్కిల్స్ అండ్ ఇండస్ట్రీ కనెక్ట్(వీజూ×జ) పోర్టల్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి శివారులో గల శాంతాబాయిటిక్ కంపెనీలు పోర్టల్ ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు . జిల్లాలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఈ పోర్టల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఉద్యోగాలు సాధించే యువత నైపుణ్యాభివృద్ధి పై దృష్టి సాధించాలని కోరారు. పరిశ్రమల యాజమాన్యాలు నిష్ణాతులైన యువకులను వెతకాల్సిన అవసరం లేదని పోర్టల్‌లో అన్ని వివరాలు లభిస్తాయని అన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు అనుభవం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ పోర్టల్ అనుభవం ఉన్నవారికి లేనివారికి ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగంకై యువత ఎక్కడో ఒత్తుకోవాల్సిన అవసరం లేదని ఈ పోర్టల్‌లో తమ బయోడేటా వివరాలు ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాలు వారిని సంప్రదించే అవకాశాలు ఉంటాయని అన్నారు. మంత్రి మొదట కళ్లకల్‌లోని బంగారమ్మ ఆలయంలో కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలోని శాంతా బయోలాజిక్స్‌లో మెదక్ జిల్లాలోని పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాల కోసం MESIC వెబ్‌సైట్‌ను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ప్రారంభించారు. కూచారం, కేజీబివి కాలేజీని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి, మెదక్ మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..**

యువత ఉద్యోగాలు సాధించేందుకు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరమైన నైపుణ్యాలు కలిగిన యువతను తయారు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ తెలంగాణలోని మొట్టమొదటి ఉద్యోగ పోర్టల్ అని అన్నారు ., మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చిట్కుల మహిపాల్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెడ్డి ,లక్ష్మీ నరసింహం గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నత్తి మల్లేష్, చంద్రశేఖర్, సర్పంచ్ రాజనాల చిత్ర రఘు, రాజనర్సింహ పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో పాలమూరులో దేశవ్యాప్త సమ్మె



- కలెక్టర్‌కు వినతిపత్రం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి ఆగస్ట్ 17(జనంసాక్షి):** భారతీయ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా నేడు పాలమూరు జిల్లా భారతీయ మజ్దూర్ సంఘ్ ఉద్యోగులు, కార్మికులు నిరసన చేపట్టారు. ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

**కనీస వేతనంలిను రూ. 30,000కు పెంచాలి...**

ఉద్యోగుల భవిష్య నిధి నిధి (ఇపిఎఫ్) పరిమితిని రూ. 30,000కు, ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం (ఇఎస్ఐసి) పరిమితిని రూ. 42,000కు పెంచాలి. ప్రతి ఉద్యోగికి భవిష్య నిధి, ఆరోగ్య బీమా సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలి. ఇపిఎస్-95 కనీస పెన్షన్‌లిను రూ. 7,500 + డిఎగా పెంచాలి, లిపాత పెన్షన్ పథకం (ఓపిఎస్)లిను అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలి

ఉద్యోగులు, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరియు యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ చౌరస్తా నుండి ప్రారంభమై కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు. ఇందులో భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ సి. రాఘువేందర్ రెడ్డి పాలమూరు జిల్లా భారతీయ మజ్దూర్ సంఘ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కరుణాకర్, మరియు సభ్యులు భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అశోక్, రంజిత్, ప్రవీణ్, కేశవ్, శ్రావణ్, రాజేష్, వెంకట్, రాఘువేందర్, ఆర్.కె, రవి, అలాగే భారత్ లేబర్ అండ్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నుంచి అధ్యక్షుడు శ్రీ కృష్ణ వర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి జగదీశ్వర్ రఘు రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండలస్థాయి ప్రజావాణి

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**కోహీర్, ఆగస్టు17(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు కోహీర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, తాగునీరు, విద్యుత్‌తో పాటు వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలకు సంబంధించి వినతులు అందాయి.
ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రాధాన్యత క్రమంలో అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై త్వరితగతిన స్పందించి నాణ్యమైన సేవలు అందించాలని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లేందుకు ప్రజావాణి ఎంతగానో ఉపయోగపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## కల్వకుర్తి ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

- ప్రత్యేక సర్వే తర్వాత 19,892 మందితో ముసాయిదా జాబితా

**కల్వకుర్తి, ఆగస్టు17 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం కల్వకుర్తి పట్టణ ఓటర్ల ముసాయిదా జాబితాను పుర కమిషనర్ మహమూద్ షేక్ సోమవారం విడుదల చేశారు. కల్వకుర్తిపట్టణంలో గతంలో 25,580 మంది ఓటర్లు ఉండగా.. ప్రత్యేక సర్వేలో మరణించిన, ఇతర ప్రాంతాలకు తరలిపోయిన, రెండుసార్లు నమోదైన ఓటర్లను గుర్తించి తొలగించారు. దీంతో 27 పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రస్తుతం 19,892 మంది ఓటర్లతో ముసాయిదా జాబితాను ప్రకటించారు.ఓటర్ల ముసాయిదా జాబితాలను కల్వకుర్తి పురపాలక సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. పేరులో లేదా ఇతర వివరాల్లో మార్పులు చేయాల్సి ఉన్నా,అర్హత ఉన్నప్పటికీ ఓటరు జాబితాలో పేరు లేకపోయినా పురపాలక సంఘ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



**సంగారెడ్డి, ఆగస్టు 17 (జనంసాక్షి):** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదుల వివరాలను తెలుసుకున్నారు.
ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.స్థానిక పోలీస్‌స్టేషన్లలో సమస్య పరిష్కారం కానివారు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిని వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## వెల్దుర్తిలో ఐదవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

- తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తిలోనే ఏర్పాటు చేయాలి



**వెల్దుర్తి ఆగస్టు 17 (జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తి పట్టణంలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి ఐదవ రోజుకు చేరుకున్నాయి అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి మారుమూల గ్రామాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేయడం వల్ల మండలంలోని విద్యార్థులందరికీ తీవ్ర అన్యాయం జరుగుతుందని అధికారులు నాయకులు స్పందించి ఆ స్కూలును వెల్దుర్తి పట్టణంలోని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారన్నారు ఈ కార్యక్రమంలో శేరిల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నవీన్ యాదవ్ బంజరవి నరేష్ ప్రసాద్ వెంచర్ల రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించాలి

**కొమురవెల్లి, ఆగస్టు 17(జనంసాక్షి):** కొమురవెల్లి మండలానికి మంజూరైన తహసిల్దారు కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా దేవస్థానం పరిసర ప్రాంతాలలో నిర్మాణం చేపట్టాలని ఈరోజు కొమురవెల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొమురవెల్లి ఎంపీడీవో ఆఫీసులో కొమురవెల్లికి నూతనంగా మంజూరైన తహసిల్దార్ కార్యాలయం కొమురవెల్లి టెంపుల్ పరిసర ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని ప్రజావాణిలో తహసిల్దార్ దివ్య గారికి ఎంపీడీవో శైలజ దేవి గారికి సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ జిల్లా కమిటి సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ కొమురవెల్లి టెంపుల్ పరిధిలో బండ గుట్ట పైన 50 గదులు నిర్మించిన స్థలానికి అనుకొని బండ గుట్ట కింద ఉన్న ప్రదేశంలో నిర్మించాలని కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని టెంపుల్ పరిధిలో దేవస్థానం భూములు చాలా ఉన్నాయని ఆ భూములను పరిశీలించి టెంపుల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తహసిల్దార్ కార్యాలయన్నీ నిర్మిస్తే



ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అలా కాకుండా మండల కేంద్రానికి దూరంలో నిర్మిస్తే కార్యాలయానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని వారన్నారు కాబట్టి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తహసిల్దార్ కార్యాలయన్నీ నిర్మించాలని వారు అన్నారు కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు ఉల్లంపల్లి సాయిలు నీల బిక్షపతి నాయకులు ఆరుట్ల రవీందర్ పాకనాటి బాలు తాడూరి రాజు దండు రవి తదితరులు పాల్గొన్నారు

## నంగునూరు మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో ప్రభాకర్ రావు



**నంగునూరు, ఆగస్టు 17(జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రభాకర్ రావు అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి రోజు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 9 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఎంపీడీవో ప్రభాకర్ రావు తెలిపారు. అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు పంపించడం జరుగుతుందని, నిర్ణీత గడువు లోపు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామాల్లో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణి కార్యక్రమంలో అర్జీ పెట్టుకోవచ్చునని ఎంపీడీవో ఎప్రభాకర్ రావు తెలిపారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి,, పలు శాఖల అధికారులు, దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నా భర్త ప్రాణాలు కాపాడండి...

- ఆర్థిక సహాయం కోసం ఓ నిస్సహాయ మహిళ వేడుకోలు



**జగదేవ్‌పూర్, ఆగస్టు 17 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న తన భర్తను కాపాడాలని వేడుకొంటూ సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద మహిళ దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది. వివరాల్లోకి వెళితే.. దౌలాపూర్ గ్రామానికి చెందిన గంధమల్ల నాగరాజు గత వారం రోజుల క్రితం కర్కపట్ల ప్రాంతంలో బైక్‌పై వెళుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొని తీవ్రంగా గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం నాగరాజును హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా ప్రమాదంలో ప్రక్కటెముకలు, భుజం, మూత్రనాళం ప్రాంతంలో ఎముకలు విరిగి ఊపిరితిత్తులకు తీవ్ర గాయాలై శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అదేవిధంగా మెడ నరాలు దెబ్బ తినడంతో పాటు వెన్నుపూస విరిగి కుడి చేయి కుడి కాలు పనిచేయడం లేదని వైద్యులు నిర్ధారించారు. దీంతో రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన తన భర్త గంధమల్ల నాగరాజు ప్రాణాలు కాపాడేందుకు దాతల సహాయం కోసం భార్య మమత ఎదురుచూస్తుంది. ప్రస్తుతం బేగంపేటలోని వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగరాజు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు మమత పేర్కొన్నారు. బీపీ, పల్స్ రేట్ పడిపోతున్నాయని, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని, వైద్యపరంగా పరిస్థితి చాలా సీరియస్‌గా ఉందని వైద్యులు చెప్పినట్లు తెలిపారు.
శస్త్రచికిత్సలు, తదుపరి వైద్య చికిత్సలకు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని పేర్కొన్నారు. ఆర్థికపరంగా తమకు అంతటి పరిస్థితి లేకపోవడంతో మానవతా దృక్పథంతో దాతలు ముందుకు వచ్చి తమకు అండగా నిలవాలని మమత కన్నీటి పర్యంతంతో విజ్ఞప్తి చేస్తున్నారు.

**సహాయం/సంప్రదింపుల కోసం:**
గంధమల్ల నాగరాజు / గంధమల్ల మమత
9866738225, 8186855008
**బ్యాంకు ఖాతా వివరాలు:** SBI – జగదేవ్‌పూర్ బ్రాంచ్
**ఖాతా నంబర్:** 20305790425
IFSC: SBIN0004698
Bank of India – బోడుప్పల్
ఖాతా నంబర్: 566110110003787
IFSC: BKID0005661

## శ్రీరంగాపూర్‌లో ప్రజావాణి ప్రారంభం

- తొలి రోజే 7 ఫిర్యాదులు
- ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం



**శ్రీరంగాపూర్, ఆగస్టు 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి సునీతఅధ్యక్షత వహించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించి ఫిర్యాదుదారులకు సమాచారం అందించాలని ఆమె ఆదేశించారు. తొలి రోజు అందిన ఫిర్యాదుల వివరాలు రెవిన్యూ శాఖ 3 ఫిర్యాదులు, ఇరిగేషన్ శాఖ 2 ఫిర్యాదులు, విద్యుత్ శాఖ2 ఫిర్యాదులు, మొత్తం 7 ఫిర్యాదులు అయితే ఈ సోమవారం పి ఆర్ ఏ ఈ అధికారి ప్రజావాణి పెట్టేరులో, హౌసింగ్ ఏఈ అధికారిప్రజావాణిలో పెట్టేరులో ఉండటం వల్ల శ్రీరంగాపూర్ప్రజావాణికి హాజరుకాలేకపోయారు. వచ్చే సోమవారం తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీఓ సునీత ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో 156 ఉద్యోగాలు, నిరుద్యోగులకు మంచి వరం

- అభివృద్ధే లక్ష్యంగా.. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ముందడుగు




**మెదక్ టౌన్, ఆగస్టు 17(జనంసాక్షి):** మెదక్ నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు స్థానికంగా ఉద్యోగ అవకాశాలను పెంచే దిశగా కీలక ముందడుగు పడింది. మెదక్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 156 ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి జిల్లా యంత్రాంగం ప్రకటన జారీ చేయడంతో ఉద్యోగ ఆశావహుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

మెదక్ నియోజకవర్గంలో వైద్య రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరత తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి, అవసరమైన సిబ్బంది నియామకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదే సమయంలో మెడికల్ కాలేజీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 4 ప్రొఫెసర్లు, 5 అసోసియేట్ ప్రొఫెసర్లు, 6 సీనియర్ రెసిడెంట్లు, 3 ట్యూటర్ల పోస్టులకు కూడా అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. వీటితో పాటు 156 ఔట్‌సోర్సింగ్ పోస్టులను పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఈ నియామకాలతో మెడికల్ కాలేజీలో సిబ్బంది కొరత కొంతవరకు తీరడంతోపాటు, వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందే అవకాశం ఉందని భావిస్తున్నారు. ముఖ్యంగా వివిధ విభాగాల్లో సిబ్బంది అందుబాటులోకి రావడం వల్ల రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడనుంది. మరోవైపు, మెదక్ జిల్లాకు చెందిన నిరుద్యోగులు, ఉద్యోగ ఆశావహులకు ఈ నియామకాలు మంచి అవకాశంగా మారనున్నాయి. స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావడంతో యువతలో ఉత్సాహం నెలకొంది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని ఉద్యోగ ఆశావహులు కోరుతున్నారు.

మెదక్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ అభివృద్ధికి, ఆరోగ్య శాఖను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఈ నియామకాలు కీలకంగా నిలుస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు. 156 ఔట్‌సోర్సింగ్ పోస్టులతో పాటు వైద్య అధ్యాపకులు, రెసిడెంట్లు, ట్యూటర్ల నియామకాలు కూడా పూర్తయితే మెడికల్ కాలేజీ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు మార్గం సుగమం కావడంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుకు ఉద్యోగ ఆశావహులు కృతజ్ఞతలు తెలిపారు.

# మొదటిరోజు నిర్వహించిన ప్రజావాణికి విశేష స్పందన

- 11 ఫిర్యాదులు స్వీకరించిన ప్రజావాణి అధికారులు



**చేర్యాల, ఆగస్టు 17(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో నిర్వహించాలన్న ఉద్దేశంతో చేపట్టిన ప్రజావాణికి విశేష స్పందన లభించింది. సోమవారం మండలంలోని ముస్త్యాల రైతు వేదికలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 11 ఫిర్యాదులు స్వీకరించారు. ఇరిగేషన్ ఏఈకి సంబంధించిన సమస్యలపై 4 ఫిర్యాదులు, భూ సమస్యలపై 3, రైతు భరోసా కోసం 1, ఇందిరమ్మ ఇల్లు కోసం 1, ఉపాధి హామీ పథకం డబ్బుల కోసం 1, తాడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టు కోసం 1 ఫిర్యాదు లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తాం: ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి

**ఆత్మకూర్, ఆగస్టు 17 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి అన్నారు.సోమవారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి, తహసీల్దార్ షేక్ చాంద్ పాషాతో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

ఈ ప్రజావాణిలో మండలం నుంచి ఆర్డబ్ల్యూఎస్, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రెవెన్యూ శాఖకు సంబంధించిన మొత్తం 3 ఫిర్యాదులు అందాయని ఎంపీడీవో తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలిస్తామని అన్నారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, తమ పరిధిలో లేని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యుత్, వైద్యం, ఉపాధి, అంగన్వాడి, హాస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు చేయూత - 4 వాలీబాల్స్ పంపిణీ



**ఆత్మకూర్, ఆగస్టు 17 (జనంసాక్షి):** ఆత్మకూరు జాతర మైదానంలోని మినీ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్న వాలీబాల్ క్రీడాకారులకు విశ్రాంత ఉపాధ్యాయుడు మాకం సత్యనారాయణ సోమవారం 4 వాలీబాల్స్ పంపిణీ చేశారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బాల్స్ అందజేశానని ఆయన తెలిపారు. యువత క్రీడల్లో రాణించి ఆత్మకూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ కొండాపురం బాలరాజు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు రాజిరెడ్డి, నర్సింలు, లింగయ్య, వర్తక సంఘం నాయకులు కల్వరాజు, శిక్షకులు ఖాదర్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# జూరాల హైస్కూల్లో ఉపాధ్యాయుల కొరత

- ప్రభుత్వం వెంటనే టీచర్లను నియమించాలి: సీపీఎం డిమాండ్




**ఆత్మకూర్, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండలం జూరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తీవ్రమైన ఉపాధ్యాయుల కొరత ఉందని సీపీఎం పార్టీ నేతలు ఆరోపించారు.

సీపీఎం పార్టీ ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్.రాజు, మండల నాయకుడు ఏ.బుచ్చన్న ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలలో సర్వే నిర్వహించారు. పాఠశాలలో ల్యాబ్ సౌకర్యం లేదని, అదనపు తరగతి గదులు, ఆట స్థలం వంటి కనీస వసతులు కూడా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జూరాల హైస్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం పార్టీ మండల కమిటీ తరపున డిమాండ్ చేశారు.

# నవాబ్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి: 6 అర్జీల స్వీకరణ




**నవాబ్‌పేట, ఆగస్టు 17(జనంసాక్షి):** నవాబ్‌పేట మండల పరిషత్ (MPP) కార్యాలయంలో సోమవారం మండలస్థాయి ప్రజావాణి (ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ రోజు మొత్తం 6 అర్జీలు రాగా, అందులో రెవెన్యూ విభాగానికి సంబంధించి 05, హౌసింగ్ (గృహనిర్మాణ) విభాగానికి సంబంధించి 01 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని అధికారులు అధికారులను ఆదేశించారు. హాజరైన అధికారులు:ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ జయరామ్ నాయక్, తహశీల్దార్ (MRO) సురేష్, మండల విద్యాధికారి (MEO) నాగ్యా నాయక్, ఎంపీఓ భద్రునాయక్, మండల వ్యవసాయ అధికారి (MAO) కృష్ణ కిషోర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీజ, పశువైద్యాధికారి (VAS) డాక్టర్ దివ్య భారతి, తదితరులు హాజరయ్యారు.

# మద్దూరులో మండల స్థాయి ప్రజావాణి




**మద్దూరు ఆగస్టు17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మద్దూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సంబంధిత సమస్యలపై రెండు వినతులు అందగా, వాటిని రెవెన్యూ శాఖ అధికారులకు పంపించారు. అప్పిరెడ్డిపల్లి, మద్దూరు గ్రామాలకు సంబంధించిన భూ సమస్యలపై వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భార్గవరాం, తహసీల్దార్ మహేష్‌గౌడ్, ఎంపీఓ సుదర్శన్‌తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రతి సోమవారం ప్రజావాణి..

- ఫిర్యాదులపై తక్షణ చర్యలు
- తొలి ప్రజావాణిలో ఐదు ఫిర్యాదులు



**మహమ్మదాబాద్, ఆగస్టు17 (జనంసాక్షి):** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన తొలి ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి,ఎంపీడీవో నరేందర్‌రెడ్డి,ఎంఈఓ రాజునాయక్,బాధితులు పత్తి గోపాల్,ఆయా గ్రామ సర్పంచులు,పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదులకు పరిష్కారం ఇక్కడే




**రాజాపూర్, ఆగస్టు 17(జనంసాక్షి):** మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో విద్యుత్ సమస్య పై చెన్నవెల్లి సర్పంచ్, గ్రామస్తులు పిర్యాదు ప్రజావాణి అధికారికి అందజేశారు. విద్యుత్ శాఖ అధికారులతో గ్రామస్తుల విద్యుత్ సమస్య ను పరిష్కరించాలని సూచించారు. చెన్నవెల్లి గ్రామంలో దళితవాడలో విద్యుత్ సరఫరా లేదని, కొత్తగా స్తంభాలు వేసి లైన్ ఏర్పాటు చేయాలని, ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పిర్యాదులో పేర్కొన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖల అధికారులు ఇక్కడే ఉంటారని మండల ప్రజలు తమ సమస్యల్ని ఇక్కడే పరిష్కారం చేసుకొనే వీలుంటుందని మండల ప్రజావాణి అధికారులు తహసీల్దార్, ఎంపిడిఓ తెలిపారు.

## రైతు కూలీ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన కామ్రేడ్ బి.ఆంజనేయులు నివాళి

**అమరచింత (జనంసాక్షి):** మండలంలో సిపిఎం నాయకులు రైతు కూలీల హక్కుల కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ బి.ఆంజనేయులు 34వ వర్ధంతిని అమరచింత మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జీస్ గోపి మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటేష్, ఆర్.రమేష్, ఏస్ అజయ్, టీ రాఘవేంద్ర ఆయన స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, కామ్రేడ్ బి.ఆంజనేయులు రైతు కూలీలు, పేదలు, అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అన్నారు.

రైతు కూలీలకు ఉపాధి, కనీస వేతనాలు, తదితర సమస్యలపై ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే కామ్రేడ్ బి . ఆంజనేయులకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం అమరచింత మండల నాయకులు రవికుమార్, చంటి, రాఘవ, షారుఖ్, సాగర్, చిన్న విష్ణు, జల్సా రమేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో
# వ్యక్తి మృతి కేసు నమోదు



**గట్టురాయిపాకుల, ఆగస్టు 17 (జనంసాక్షి):** అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకున్న సంఘటన స్థానిక ఎస్సై యం. రమేష్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా వారు అందించిన వివరాల ప్రకారం మండల పరిధి లోని గట్టురాయిపాకుల గ్రామానికి చెందిన సల్ల సుబ్బయ్య తండ్రి లింగయ్య, వయసు 50 సంవత్సరాలు, కులం గొల్ల, వృత్తి వ్యవసాయం అను వ్యక్తి గత కొంతకాలంగా తన వ్యవసాయ పొలానికి తెచ్చిన అప్పులు తీరలేదని బాధపడుతూ సోమవారం ఉదయం తన పొలంలో గల చెట్టుకు తనంతట తానుగా పలుపు తాడుతో ఉరేసుకొని చనిపోయాడని అతని భార్య సల్ల ఉత్తరమ్మ,ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## వినతులతో విసిగిపోయాం.. ఇక ఉద్యమమే



**రాజోలి, ఆగస్టు 17 (జనంసాక్షి):** 25 ఏళ్లుగా రోడ్డు కోసం ఎదురుచూసిన మాన్‌దొడ్డి గ్రామస్థులు ఇక కార్యాచరణకు సిద్ధమయ్యారు. రోడ్డు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. రోడ్డు సౌకర్యం లేక అత్యవసర వేళల్లో అంబులెన్స్‌లు గ్రామానికి చేరుకోలేకపోతున్నాయని, గర్భిణులు, అనారోగ్య బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్‌దొడ్డి, పచ్చర్ల, తనగల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతులు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఇక వినతులతో కాదు..ఉద్యమంతోనే సమస్య పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు పనులకు వెంటనే శాంక్షన్ మంజూరు చేసి నిర్మాణం చేపట్టకపోతే ప్రజలను సమీకరించి ఆందోళనకు దిగుతామని మాన్‌దొడ్డి గ్రామానికి చెందిన ఖలీల్ హెచ్చరించారు.

## ఉప్పునుంతలకు 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలి

- ప్రజావాణిలో బీఎస్పీ మండల ఇన్‌చార్జ్ వినతి
- నాలుగు ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** మండల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఉప్పునుంతలలో 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని బీఎస్పీ మండల ఇన్‌చార్జ్ ప్రజావాణిలో అధికారులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది. నోడల్ అధికారి, ఎంపీడీవో వరుణ్‌తేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి 27 శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం నాలుగు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. ఉప్పునుంతల మండలానికి 108 అంబులెన్స్ ఏర్పాటు చేయడంతోపాటు లత్తిపూర్ గ్రామంలో బాట సమస్య పరిష్కరించాలని, పెద్దాపూర్, మొల్గర గ్రామాల్లో ఇసుక డంపులను సీజ్ చేయాలని, వంట మనిషి పోస్టును భర్తీ చేయాలని వినతులు అందినట్లు పేర్కొన్నారు.

ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిని డిజిటల్ పోర్టల్‌లో నమోదు చేసి ఫిర్యాదుదారులకు ప్రత్యేక రిజిస్ట్రేషన్ నంబర్ అందజేస్తున్నామని ఎంపీడీవో వరుణ్‌తేజ్ తెలిపారు. దీంతో ప్రజలు తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# చికిత్సకు ఆర్థిక సాయం చేయండి

- కాలుఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న మైముదా బేగం..ఇప్పటికే రూ.5 లక్షలు ఖర్చు
- డబ్బులు అయిపోవడంతో ప్లాస్టిక్ సర్జరీకి దాతల సాయం కోసం భర్త సాదిక్ వేడుకోలు





**కల్వకుర్తి,ఆగస్టు 17, (జనంసాక్షి):** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం జీడిపల్లి గ్రామానికి మైనార్టీ మహిళ కాలు బ్లడ్ ఇన్ఫెక్షన్‌కు గురై శస్త్రచికిత్స చేయించుకున్న 32 ఏళ్ల మైముదా బేగం ప్రస్తుతం తదుపరి చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.ప్రైవేటు ఆసుపత్రిలో ఇప్పటివరకు సుమారు రూ.5 లక్షలు ఖర్చు చేసినట్లు ఆమెకుటుంబ సభ్యులు,భర్తసాదిక్ తెలిపారు.ప్రస్తుతం చేతిలో డబ్బులు లేకపోవడంతో వైద్య చికిత్సను కొనసాగించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం. చేశారు.మైముదా బేగంకు కామినేని ఆసుపత్రిలో కాలుకు శస్త్రచికిత్స చేయించగా ప్రస్తుతం ఇన్ఫెక్షన్ తగ్గుముఖం పట్టిందని కుటుంబ సభ్యులు,భర్త ఎండి సాదిక్ తెలిపారు.అయితే వైద్యుల సూచన మేరకు తదుపరి దశలో ప్లాస్టిక్ సర్జరీ చేయాల్సి ఉందని, ఇందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు.చికిత్సకు సంబంధించిన సమయం కూడా మరో రెండు రోజులు మాత్రమే ఉందని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీతో పాటు అవసరమైన వైద్యం అందేలా ఎమ్మెల్యే, ఎంపీ,ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు,అధికారులు,దాతలు సహకరించాలని మైముదా బేగం భర్త ఎండీ సాదిక్ వేడుకున్నారు. మానవతా దృక్పథంతో స్పందించి తమ కుటుంబానికి ఆర్థికంగా లేదా వైద్యపరంగా సహాయం చేయాలని కోరారు.దాతలు ముందుకు వచ్చి మైముదా బేగం చికిత్సకు అండగా నిలవాలని కుటుంబ సభ్యులు,భర్త ఎండి సాదిక్ విజ్ఞప్తి చేశారు.

## నవాబుపేటలో
## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిరసన ప్రదర్శన

- కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి
- మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పిలుపుతో ధర్నా



**నవాబుపేట, ఆగస్టు 17 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నవాబుపేట మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పిలుపు మేరకు, మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఆదేశాలతో ఈ ధర్నా నిర్వహించారు. మండల పాత బస్టాండ్ పరిసరాల్లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల విషయంలో గౌరవ హైకోర్టు నాలుగు సార్లు గడువు ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదని నిలదీశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నూతన సర్పంచులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో ఉప్పునుంతల పీఏసీఎస్ ఆదర్శం

- రూ.2.50 కోట్లతో వేరుశనగ డికార్టికేటర్ ప్రారంభం
- రైతులకు స్థానికంగానే కొనుగోలు, విత్తన పంపిణీ సౌకర్యాలు
- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ







**ఉప్పునుంతల, (జనంసాక్షి):** వ్యవసాయ రంగంలో ఉప్పునుంతల మండలం అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోందని, ఇతర ప్రాంతాల రైతులకు రోల్ మోడల్‌గా మారుతోందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అంచెలంచెలుగా అభివృద్ధి చెందడం అభినందనీయమన్నారు.

పీఏసీఎస్, రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) ఆధ్వర్యంలో రూ.2.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక వేరుశనగ డికార్టికేటర్ యూనిట్‌ను సోమవారం సంఘం చైర్మన్ మూడు నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పునుంతల పీఏసీఎస్ రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఉమ్మడి జిల్లాలోనే సుమారు రూ.4 కోట్ల మిగులు బడ్జెట్‌తో ముందుకు సాగడం విశేషమన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఉప్పునుంతలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డికార్టికేటర్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.

రైతులు తమ ఉత్పత్తులను దళారులు, కమిషన్ ఏజెంట్లకు తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే కొనుగోలు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. అదే విధంగా రైతులకు అవసరమైన విత్తనాలను స్థానికంగానే అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ రంగంలో సహకార సంఘం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. డికార్టికేటర్ అందుబాటులోకి రావడంతో వేరుశనగ రైతులకు అదనపు ప్రయోజనం కలగడంతోపాటు, ఉత్పత్తికి విలువ పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో టీజీసీయూ ఎండీ అన్నపూర్ణ, జాయింట్ రిజిస్ట్రార్ పరిమళ, నాగర్‌కర్నూల్ డీసీవో రఘునాథరావు, సూపరింటెండెంట్ మధు, సహకార శాఖ అధికారులు, నాగర్‌కర్నూల్, వనపర్తి అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, డీసీసీబీ ఉమ్మడి జిల్లా డీజీఎం కృష్ణప్రసాద్, అచ్చంపేట బ్రాంచ్ మేనేజర్ సాహిదా బేగం, ఏరియా మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, సీఈవో కొత్త రవీందర్‌రావు, కొండనాగుల పీఏసీఎస్ సీఈవో గుజ్జ రాజవర్ధన్‌రెడ్డి, తెలకపల్లి సీఈవో ధర్మవీర్, గోపాల్‌పేట సీఈవో రామ్మోహన్, కల్వకుర్తి సీఈవో వెంకటరెడ్డి, అచ్చంపేట సీఈవో ఎల్లయ్య, పాలక వర్గ సభ్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి పనుల పరిశీలన

• పనులు వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి,ఆగస్టు 17(జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిని, ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ దశల పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణాన్ని ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ఆసుపత్రి అందుబాటులోకి వస్తే కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు అత్యవసర, నాణ్యమైన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి,సకాలంలో వైద్యం పొందే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం.. అదే నా సంకల్పం

• యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం: సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి
• ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి

**కల్వకుర్తి,ఆగస్టు 17,(జనంసాక్షి):** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహించిన ఉద్యోగ నియామక ఇంటర్వ్యూలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు,టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకుని అందివచ్చిన ప్రతి ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం లేదా ప్రైవేట్ ఉద్యోగం ఏదైనా సరే ఉపాధి పొందుతూ కుటుంబానికి ఆర్థిక స్థిరత్వాన్నికల్పించుకోవాలన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరికి ఉద్యోగం ఉండాలన్నదే తన సంకల్పమని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడం, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం ఇలాంటి ఉద్యోగ నియామక కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు.



**22 మందికి ఇంటర్వ్యూలు...**

"యువతకు ఉద్యోగం.. కుటుంబానికి భరోసా.. సమాజానికి అభివృద్ధి" అనే లక్ష్యంతో నిర్వహించిన ఈ ఉద్యోగ ఇంటర్వ్యూకు కల్వకుర్తినియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి 22 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఆమనగల్ మండలం నుంచి ఎనిమిది మంది, తలకొండపల్లి మండలం నుంచి ముగ్గురు, వెల్దండ మండలం నుంచి 11 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

యువత భవిష్యత్తు కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ తమకు అండగా నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి యువత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర, శ్రీనివాస్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, చంద్రశేఖర్‌తో పాటు ఇంటర్వ్యూకు హాజరైన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# మైదాన ప్రాంత బంజారాలకు న్యాయం చేయాలి

• చట్టసభల్లో ఎస్టీ రిజర్వేషన్లు కల్పించాలి: బంజారా సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతినాయక్



**గోపాల్పేట, ఆగస్టు 17 (జనంసాక్షి):** మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న బంజారా ప్రజలకు ప్రభుత్వం న్యాయం చేయాలని బంజారా సేవాదళ్ మైదాన ప్రాంత రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం గోపాల్పేట మండలంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బంజారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, గద్వాల జిల్లాల్లోని బంజారా కుటుంబాలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం బాంబే, పూణే, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వలస వెళ్లడంతో అనేక మంది బంజారా పిల్లలు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. ఉన్నత విద్య చదివిన యువతకు తగిన ఉద్యోగాలు లభించక ఆటోలు నడుపుకుంటూ, అడ్డా కూలీలుగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.

తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాలతో పోలిస్తే మైదాన ప్రాంత బంజారాలకు రాజకీయ, విద్యా, ఆర్థిక అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని తిరుపతినాయక్ ఆరోపించారు. మైదాన ప్రాంతాల్లో బంజారా జనాభాకు అనుగుణంగా చట్టసభల్లో ఎస్టీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

బంజారా సేవాదళ్ ఆధ్వర్యంలో మైదాన ప్రాంత బంజారాల హక్కుల సాధన కోసం ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల్లో పర్యటించి సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. బంజారా ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వారి హక్కులను కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని తిరుపతినాయక్ స్పష్టం చేశారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

• తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్
• మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 17 (జనంసాక్షి):** తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 19 న హైదరాబాద్ లోని విద్యుత్ సౌధ లో చేపట్టనున్న మహాధర్నా కు సంబంధించిన పోస్టర్ ను సోమవారం నాగర్ కర్నూల్ సర్కిల్ విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ జెఎసి నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించి పీఆర్సీ ప్రక్రియను వెంటనే ప్రారంభించి, పీఆర్సీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని కోరారు. ప్రధానంగా 1999 నుంచి 2004 మధ్యకాలంలో ఉద్యోగాల్లో చేరిన వారికి సంబంధించిన ఈపీఎఫ్‌ను జీపీఎఫ్‌గా మార్చే అంశాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య కారణంగా అనేక మంది ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగులకు ప్రయోజనం కలిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి, వాటిని వెంటనే భర్తీ చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టుల కారణంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై అదనపు పనిభారం పడుతోందని, దీనివల్ల విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అవసరమైన మేరకు నియామకాలు చేపట్టి సిబ్బంది కొరతను అధిగమించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు, ఇతర సిబ్బందికి సంబంధించిన పదోన్నతులు, సర్వీస్ సమస్యలు, పెండింగ్ బకాయిలు, ఉద్యోగ భద్రత తదితర అంశాలను కూడా పరిష్కరించాలని నాయకులు కోరారు.

ఉద్యోగులకు అందాల్సిన హక్కులు, ప్రయోజనాలను నిబంధనల ప్రకారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై యాజమాన్యాలు జేఏసీతో చర్చలు జరిపి పరిష్కార మార్గాలను చూపాలని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. విద్యుత్ రంగం సక్రమంగా పనిచేయడంలో ఉద్యోగులు, ఆర్టిజన్లు, సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా సంస్థల పనితీరు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు, విద్యుత్ ఉద్యోగుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డుపై మోడీ బొమ్మ ఉండాలి



**గద్వాల, ఆగస్టు 17(జనంసాక్షి):** కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం గద్వాలలో నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ, రేషన్‌లో 6 కిలోల బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంటే, ఒక్క కిలో మాత్రమే రాష్ట్రం ఇస్తుందని అన్నారు. కేంద్ర వాటాకు గుర్తింపు లేదని, అందుకే రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫోటో తప్పనిసరిగా ముద్రించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కార్డుపై ముగ్గురు నేతల ఫోటోలు వేస్తూ రాజకీయం చేస్తుందని విమర్శించారు. 2013 ఎన్ ఎఫ్ ఎస్ ఏ,పిఎన్ జి కే ఏ వై పథకాల ద్వారా దేశవ్యాప్తంగా 81.35 కోట్ల మందికి ఉచిత బియ్యం అందుతుందని, ఈ వివరాలు ప్రజలకు తెలిసేలా రేషన్ కార్డులపై ముద్రించాలని కోరారు.

లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, ఉపాధ్యక్షులు బలిగేరా నల్లారెడ్డి, దామ నాగరాజు, బాలేశ్వర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత మధుగౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దరూర్ కిష్టన్న, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహ, కౌన్సిలర్లు కుమ్మరి శ్రీనివాసులు, శాలన్న, చంద్రశేఖర్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 19న మహాధర్నాను విజయవంతం చేయాలి



**నారాయణపేట ఆగస్టు 17 (జనంసాక్షి):** విద్యుత్ ఉద్యోగుల పి.ఆర్.సి, ఆర్టీజన్ కార్మికుల ఏ.పి.ఎస్.ఈ.బి. రూల్స్ మరియు ఈ.పి.ఏ.ఫ్.టూ. జీపీఏఫ్ తదితర ప్రధాన డిమాండ్ లోపై తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఈ నెల 19 మహాధర్నా కు పిలుపు నిచ్చింది. ఈ ధర్మా గోడ పత్రికను నారాయణపేట సర్కిల్ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మొగులప్ప , పి.గోవింద్ రాజు, (1104 యూనియన్), కే.ఎల్.శ్రీను 327 , వెంకటన్న (ఎస్.సి,ఎస్టీ)ల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్‌లను నేరవేర్చాలని సర్కిల్ కార్యాలయం ముందు నినాదాలు చేశారు. ఈ నెల 19 న హైదరాబాద్ లో జరిగే మహాధర్మాలో కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని టి. జాక్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ రఫీ, మహేష్ గౌడ్, జీ. రవీంద్ర చారీ, నజీర్ అహ్మద్, భీమప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో ఘన కీర్తి సాధించవచ్చు



గద్వాల ఆగస్టు 17 (జనంసాక్షి): స్థానిక విశ్వేశ్వ రయ్య మెమోరియల్ హైస్కూల్‌లో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేకువజామున విద్యార్థులు మువ్వన్నెల జెండాలతో, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో పట్టణ ప్రధాన వీధుల గుండా జాతీయ నినాదాలతో ప్రభాతభేరి నిర్వహించి జాతీయ స్ఫూర్తిని చాటారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరిగిన వేడుకలకు విద్యాకమిటి చైర్మన్ పి. సాయిబాబ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు నైతిక విలువలు అలవరచుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ప్రస్తుతం డాక్టర్లుగా సేవలందిస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులను సన్మా నించారు. గత సంవత్సరం 10వ తరగతిలో 577 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచిన కె. ఐశ్వర్యకు విద్యాకమిటి తరపున రు 10,000 నగదు బహుమతి అందజేశారు.500 కంటే ఎక్కువ మార్కులు సాధించిన కె. సాన్విబృంద, కె. మహాలక్ష్మి, బి. పావని, ఎం. జశ్వంతి, ఠాకూర్ ఆర్తి, బి. అఖిల, జి. శయిస్తానాజ్ లకు ప్రతిభా పురస్కారాలు, నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో న్యూగంజ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. మహేశ్వర్ రెడ్డి, విద్యాకమిటి వైస్ చైర్మన్ జి. తిమ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. విజయమోహన్, కోశాధికారి జి. గోవర్ధన్, డైరెక్టర్లు ఎన్. భాస్కర్, ఎం. హరీష్కుమార్, బి. లక్ష్మీనరసింహులు, కె.ఆర్. మద్దిలేటి, ప్రిన్సిపాల్ భారతి ఫడ్నిస్, ప్రధానోపాధ్యాయుడు ఇ. కిషోర్ కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



ఉర్కొండ, ఆగస్టు 17 (జనంసాక్షి); ఉర్కొండ మండలంలోని ఉరు కొండ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కుడు మాజీ వార్డు సభ్యులు మొం డ్ల సిద్ధు తండ్రి ఇటీవల అనా రోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ అధ్యక్షులు మాజీ మంత్రి డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి సిద్ధు నివాసానికి వెళ్లి పరామర్శించి వారి తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ ధైర్యపడవద్దని అన్నివిధాలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయ కులు, జిల్లా, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కందూరు గ్రామ రైతులకు కే.ఎల్.ఐ కాలువ నీరు అందించాలి

- ప్రజావాణిలో కందూరు రైతుల వినతి



ఖిల్లా ఘనపురం, ఆగస్టు 17 (జనంసాక్షి): కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (కే.ఎల్.ఐ) కాలువ ద్వారా వచ్చే సాగునీటిని తమ గ్రామ పంట పొలాలకు అందించాలని కందూరు గ్రామ రైతులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో వారు అధికారులకు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు ఐదేళ్ల క్రితం మానాజీపేట, మల్కాపురం శివారులో కాలువ నిర్మాణం కోసం భూ సర్వే నిర్వహించారు. అనంతరం భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, మల్కాపూర్ శివారులోని ప్రభుత్వ పాఠశాల వెనుక వరకు కాలువను నిర్మించారు. అక్కడి నుండి కందూరు శివారు కేవలం అర కిలోమీటరు దూరంలోనే ఉన్నప్పటికీ, కొందరు మల్కాపూర్ రైతులు అడ్డుకోవడంతో కాలువ పనులు నిలిచిపోయాయి. దీనితో తమకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కందూరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**రైతుల అభిప్రాయాలు...**

మా పంట పొలాలకు తక్షణమే నీళ్ళు ఇవ్వాలి. మల్కాపూర్ నుండి మా గ్రామ శివారు వరకు నిలిచిపోయిన కాలువ పనులు తిరిగి చేపట్టి, రైతులకు సాగునీరు అందించి మా సమస్యను పరిష్కరించాలి.

**సత్తి రెడ్డి, కందూరు గ్రామ రైతు...**



వనపర్తి ఎమ్మెల్యే గారు స్పందించి మా భూములకు నీరు అందించేలా కే.ఎల్.ఐ. కాలువ సమస్యను తీర్చాలి. ఈ కాలువ ద్వారా దాదాపు 2,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రైతులం అందరం ఈ భూములపైనే ఆధార పడి వ్యవసాయం చేసుకుంటున్నాము. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు నష్టపోయే ప్రమాదం ఉన్నందున, ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ తీసుకుని ఈ సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నాం.

**- గట్టన్న యాదవ్, కందూరు గ్రామ రైతు**

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన..

- ఎన్నికల్లో హామీ ఇచ్చినా తులం బంగారం పథకం ఏమైంది..?
- నంచర్ల ఎక్స్‌రోడ్డులో బీఆర్ఎస్ శ్రేణుల నిరసన..



మహమ్మదాబాద్,ఆగస్టు17(జనంసాక్షి): పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కాం గ్రెస్ ప్రభుత్వం నిరుగారుస్తోందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడంతోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం అందించాలని, డిమాండ్ చేస్తూ సోమవారం నంచర్ల గేట్ ఎక్స్‌రోడ్డులో బీఆర్ ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి.గోపాల్, మాజీ జెడ్పీటీసీ ఎం.శ్రీని వాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పి.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ..పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకా లను తీసుకొచ్చిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనం సకాలంలో అందడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతోపాటు ఆడపడుచులకు తులం బంగారం అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని,కానీ ఇప్పటివరకు ఒక్క మహిళకు కూడా తులం బంగారం అందించ లేదని వారు విమర్శించారు. ఉన్న పథకాలను కూడా సక్రమంగా అమలు చేయకుండా పేదల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేస్తోందని ఆరోపించారు.పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను నిరాటంకంగా అమలు చేయా లని ఎన్నికల హామీ మేరకు తులం బంగారం అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాం డ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా గ్రామ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రజలు అత్యవసర సమయంలో జాతీయ టోల్‌ఫ్రీ నంబర్ 112 సద్వినియోగం చేసుకోవాలి: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట ఆగస్టు 17(జనంసాక్షి): అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు పోలీసుల సహా యం త్వరితగతిన అందించేందుకు 112 జాతీయ టోల్‌ఫ్రీ నంబర్‌పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్య నారాయణ చౌరస్తాలో టౌన్ ఎస్ఐ వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యవసర పోలీస్ సహా యం కోసం గతంలో ఉప యోగించే డయల్ 100కు బదులుగా 112 జాతీయ టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా అత్యవసర సేవల కోసం 112 నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు.ప్రమాదాలు, నేర సంఘటనలు, మహిళలు లేదా బాలికల భద్రతకు సంబంధించిన అత్యవసర పరిస్థితులు, ప్రజల ప్రాణా లు లేదా ఆస్తులకు ముప్పు ఉన్న సందర్భాల్లో వెంటనే 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు.112కు కాల్ చేసినప్పుడు సంఘటన జరిగిన ప్రదేశం, పరిస్థితి, అవసరమైన సహాయం వంటి వివరాలను స్పష్టంగా తెలియజేయాలని కోరారు. సమాచారం అందిన వెంట నే సంబంధిత పోలీస్ సిబ్బందికి సమాచారం చేరి, అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థులు, యువత 112 నంబర్‌పై అవగాహన కలిగి ఉండా లని, తమ కుటుంబ సభ్యు లు, స్నేహితులు చుట్టుపక్క ల ప్రజలకు కూడా ఈ అత్య వసర సేవ గురించి తెలియ జేయాలని ఎస్ఐ సూచిం చారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, పోలీస్ సిబ్బంది, విద్యార్థు లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులలో ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్

గద్వాల నడిగడ్డ, ఆగస్టు17 (జనంసాక్షి); జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి వి. శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని గట్టు బాలికల, అలంపూర్ బాలికల, ఇటిక్యాల బాలుర, ఐజ బాలుర, గద్వాల్ బాలుర గురుకుల పాఠశాలల్లో 8వ, 9వ తరగతుల్లో ఎస్సీ బాలికలు, బాలురకు ఉన్న ఖాళీలను, ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ బాయ్స్- 13, గర్ల్స్- 7, బైపీసీ బాయ్స్- 24, ఖాళీలు ఉన్నాయని జిల్లా సమన్వయ అధికారి తెలిపారు. స్పాట్ కౌన్సెలింగ్ ఈ నెల 19వ తేదీన బుధవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు టి.జి.ఎస్. డబ్ల్యూ.ఆర్.ఎస్.,జూనియర్ కళాశాల, గట్టు నందు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 8వ, 9వ తరగతులు, ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు తమకు సంబంధించిన హాల్ టికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తదితర అవసరమైన ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు 10వ తరగతి మార్కుల జాబితాను కూడా వెంట తీసుకురావాలని జిల్లా సమన్వయ అధికారి వి.శోభారాణి సూచించారు.

# మండల స్థాయిలో పకడ్బందీగా ప్రజావాణి



తెలకపల్లి, ఆగస్టు 17, (జనంసాక్షి): మండల ప్రజల సమస్యల పరిష్కారానికి మండలంలోని ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రజావాణి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. కార్యక్రమంలో 19 శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నాలుగు గ్రామాలకు చెందిన ప్రజల నుంచి మొత్తం ఐదు ఫిర్యాదులు అందాయని, ఇందులో మేజర్ గ్రామపంచాయతీ తెలకపల్లి నుంచి పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఒకటి, పెద్దూరు నుంచి రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు, రాకొండ నుంచి రెవెన్యూ శాఖకు సంబంధించి ఒకటి, గట్టురాయిపాకుల నుంచి రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక ఫిర్యాదు వచ్చాయని తెలిపారు. అందిన అన్ని దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేశారు. ఫిర్యాదుదారులకు ఆన్‌లైన్ అక్నాలెడ్జ్‌మెంట్‌లు కూడా అందజేశారు. సంబంధిత మండల స్థాయి అధికారులు ఫిర్యాదులపై విచారణ చేపట్టి 30 రోజుల్లోగా పరిష్కారం చూపాలని ఆదేశించారు.జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణి తరహాలోనే మండల స్థాయిలో కూడా ప్రజావాణిని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీఓఎంఎస్ నం.4 ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు దూర ప్రాంతాలకు ప్రయాణించి వ్యయప్రయాసలకు గురికాకుండా తమ సమస్యలను సమీపంలోని మండల స్థాయిలోనే సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కారం పొందాలని కోరారు.

# గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి బేస్‌లైన్ డేటా కీలకం: జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 17(జనం సాక్షి):గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిలో సమగ్ర బేస్‌లైన్ డేటా సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. భవిష్యత్‌లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, విద్యుత్, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించే దుకు ఈ డేటా కీలక ఆధారంగా ఉంటుందని ఆమె తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి హాల్ లో జరిగిన డీసీహెచ్‌బీ – జనగణన – 2027 సమావేశంలో జిల్లా అధికారులకు కలెక్టర్ పలు సూచనలు, కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం జరుగుతున్న భారత జనాభా లెక్కలు 2027 (16వ జనగణన) లో భాగంగా, మునుపటి కంటే భిన్నంగా ఈసారి సరికొత్త డిజిటల్ పద్ధతుల్లో డీసీ హెచ్ బీ డేటా సేకరణ ప్రక్రియ సాగుతోందనీ, జిల్లాకు విడివిడిగా డీ సీ హెచ్ బీ నివేదికను నిరం తరాయంగా ప్రచురిస్తున్నారని, ఇది క్షేత్రస్థాయి (గ్రామ, పట్టణ) ప్రణాళిక లు, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ప్రధాన వనరుగా ఉపయోగప డుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ ఫంక్షనరీలకు డేటా సేకరణ విధానంపై ఇప్పటికే శిక్షణ అందించినట్లు తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన సుమారు 400 అంశాలు, మున్సిపా లిటీలకు సుమారు 420 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత శాఖల నుంచి సేకరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యకు సంబంధించిన పాఠశాలలు, కళాశాలలు,వృత్తి విద్యా సంస్థలు, వాటి నిర్వహణ విధానం, దూరం తదితర వివరాలను నమో దు చేయాలని సూచించారు. అదే విధంగా వైద్య రంగంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్య సిబ్బం ది,పడకల సంఖ్య, పారా మెడికల్ సిబ్బంది, మెడికల్ షాపులు తదితర వివరాలను సేకరించాలన్నారు.

తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, పోస్టల్, మొబైల్ నెట్‌వర్క్, విద్యుత్, బ్యాంకింగ్, భూముల వినియోగం, సాగునీరు, వ్యవసాయం, పశుసంవ ర్ధక, పరిశ్రమలు తదితర అన్ని రంగాలకు సంబంధించిన సమాచారాన్ని సమగ్రం గా నమోదు చేయాలని సూచించారు.ప్రతి డేటాను క్షుణ్ణంగా పరిశీలించాలని, డేటా సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సంబంధిత అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో సేకరించిన సమా చారాన్ని మండల, జిల్లాస్థాయిలో సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు తప్పనిసరిగా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు.

ప్రతి గ్రామ పంచాయతీలో సంబంధిత శాఖల ఫీల్డ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యా యులు, విద్యుత్ శాఖ సిబ్బంది,వ్యవసాయ, వైద్య, రవాణా తదితర శాఖల అధికారులు సమన్వయంతో సమావేశా లు నిర్వహించి సమాచారా న్ని నిర్ధారించుకోవాలని సూచించారు.

**15 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలి...**

డేటా సేకరణ, పరిశీలన, అవసరమైన సవరణల ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. వచ్చే వారంలో మండల, జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిం చి ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించిన డేటా సేకర ణ ఎంతవరకు పూర్తయిం ది, సంబంధిత అధికారులు ధ్రువీకరించారా లేదా అనే అంశాలను పరిశీలించను న్నట్లు తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేకతగా ఉన్న పర్యాటక ప్రాంతాలు, చేనేత, స్థానిక ఉత్పత్తులు, ప్రత్యేక వృత్తులు, ఇతర అభివృద్ధి అవకాశాలను కూడా డేటాలో నమోదు చేయాలని సూచించారు.

భవిష్యత్‌లో 20 నుంచి 30 సంవత్సరాల వరకు అభివృద్ధి ప్రణాళికలకు ఈ బేస్‌లైన్ డేటా ఉపయోగ పడే అవకాశం ఉన్నందున ప్రతి అధికారి ఈ కార్యక్ర మాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించాల ని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి నాణ్యమైన, ఖచ్చితమైన డేటాను అందించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి ఉన్నారు.

# రాజోలి ప్రజావాణికి 7 ఫిర్యాదులు

**రాజోలి, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఎంపీడీఓ అబ్దుల్ సయ్యద్ ఖాన్ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీఓ తెలిపారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# కృష్ణ ప్రజావాణికి 28 దరఖాస్తులు



**కృష్ణ, ఆగస్టు 17 (జనంసాక్షి):** కృష్ణ మండల ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో 28 దరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో కొన్ని గ్రూప్స్ సభ్యులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కిషోర్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ నిజామొద్దీన్, ఏఓ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు. కాగా 7 మంది అధికారులు పాల్గొనలేదు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రత్యక్ష వేదిక

- **నోడల్ అధికారి ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి**



**ఊర్కొండ, ఆగస్టు 17, (జనంసాక్షి):** ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశానుసారం నోడల్ అధికారి ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేశారు. ప్రజావాణిలో మూడు వినతి పత్రాలు వచ్చాయని అవి రెవెన్యూ సంబంధించి రావడంతో సంబంధిత రెవెన్యూ అధికారి మండల తహసీల్దార్ యూసుఫ్‌అలీ సమస్యపై చర్చించడం జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్ యూసుఫ్ అలీ,మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, మండల వ్యవసాయ అధికారి దీప్తి, మండల విద్యుత్ అధికారి సాయన్న గౌడ్, మండల పశువైద్యాధికారి రాజేష్, ఏఎస్ఐ లచ్చునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణకు టీకాలు తప్పనిసరి

- **5,10,16 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ టీకాలు వేయించుకోవాలి: ఆర్డీవో అర్చన**



**తెలకపల్లి, ఆగస్టు 17 (జనంసాక్షి):** వ్యాధుల నివారణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని నాగర్‌కర్నూల్ ఆర్డీవో అర్చన సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ వ్యాక్సినేషన్ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాణాంతకమైన డిఫ్తీరియా, పెర్టుసిస్ (కోరింత దగ్గు) వంటి వ్యాధుల నివారణకు 5, 10, 16 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ బూస్టర్ డోసులు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. శరీరంలో క్రమంగా తగ్గుతున్న వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ఈ టీకాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరికీ టీకా అందేలా వైద్య సిబ్బంది పకడ్బందీ ప్రణాళికతో ప్రత్యేక వ్యాక్సినేషన్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. టీకాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఎలాంటి అపోహలు టీకాకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ లక్ష్మణ్ నాయక్, హెల్త్ సూపర్‌వైజర్ యశోద, హెల్త్ అసిస్టెంట్ సందీప్ రెడ్డి, ఏఎన్ఎంలు కవిత, శాంత, స్టాఫ్ నర్స్ పార్వతమ్మ, ఆశా కార్యకర్తలు పుష్ప, కురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి స్టడీ చైర్,ప్యాడ్ పంపిణీ



**మల్దకల్, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పీఎం శ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారంతహసీల్దార్ ఝాన్సీరాణి మల్దకల్ మండలంలో మార్చి 2026 పదవ తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ విద్యార్థిని కుమారి గ్రేసిని అభినందిస్తూ స్టడీ చైర్,స్టడీ ప్యాడ్‌ను వారి తండ్రి రాజశేఖర్‌కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ సమక్షంలో అందజేస్తూ గ్రేసి బాగా చదువుకొని మంచి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించడం జరిగింది.

# వీధిలైట్లు ఏర్పాటు చేయండి



**అయిజ, ఆగస్టు 17 (జనంసాక్షి):** అయిజ పట్టణంలో ప్రజల అవసరార్థం చాలా కాలనీలో వీధిలైట్లు, ఐమాక్స్ లైట్లు ఏర్పాటు కొరకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘ నాయకులు. అయిజ మునిసిపాలిటీ పరిధిలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు ప్రజా సంఘాల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. రోజు రోజుకి ఐజ పట్టణము అభివృద్ధి దిశగా ప్రయాణం చేస్తున్న క్రమంలో మౌలిక వసతులు సరిగా లేనందు వల్ల ప్రజలు చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారు. అందులో ప్రధానంగా పట్టణము సుందరీకరణ కొరకు అవసరమైన దగ్గర వీధిలైట్లు అవసరమైన దగ్గర ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని ఈ క్రింది తెలిపిన విధంగా వినతి సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘ నాయకులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు రద్దు చేయొద్దు.. గద్వాల ఆర్డీవో కార్యాలయం ముందు బిఆర్ఎస్ భారీ ధర్నా



**గద్వాల, ఆగస్టు 17 (జనంసాక్షి):** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, తులం బంగారం, రైతు బీమా, రైతు బంధు వంటి సంక్షేమ పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం క్రమంగా రద్దు చేసే కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ గద్వాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు.గద్వాల ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, వెంటనే అన్ని పథకాలను పునరుద్ధరించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా ఇచ్చిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను, రైతుల జీవనాధారమైన రైతు బంధు, రైతు బీమా పథకాలను నిలిపివేయడం తీవ్ర అన్యాయమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను గాలికి వదిలేసి, ఇప్పటికే ప్రజలకు మేలు చేస్తున్న పథకాలను కూడా రద్దు చేయాలని చూస్తోందని విమర్శించారు.

ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు "సంక్షేమ పథకాలు ఆపొద్దు", "రైతు వ్యతిరేక ప్రభుత్వం గద్దె దిగాలి" అంటూ నినాదాలు చేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పేదలు, రైతుల నడ్డి విరుస్తున్నాయని ఆరోపించారు. ఈ ధర్నాలో వాసు హనుమంత నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్, గంజిపేట రాజు, బాసు శ్యామలతో పాటు పట్టణం లోని అన్ని వార్డుల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలు చెల్లించి, అన్ని సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**మల్దకల్, ఆగస్టు 17 (జనంసాక్షి):** ప్రతి సోమవారము ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్దకల్ ఎంపిడిఓ ఆంజనేయ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ప్రజా కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నము 1 గంట వరకు మండల పరిషత్ కార్యాలయము సమావేశ మందిరములో ఆర్జీలు ఫిర్యాదులు సమస్యలను నేరుగా సంబంధిత అధికారులు ఫిర్యాదు చేశారు.తాసిల్దార్ సంబంధించి మూడు, వ్యవసాయ శాఖ సంబంధించి ఒక దరఖాస్తు, ఎంపీడీవోకు 5 ఎంపీఓట్లు మూడు దరఖాస్తు లను వచ్చాయి.ఈ ప్రజావాణిలో 24 శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు ఎంపీడీవో ఆంజనేయరెడ్డి తాసిల్దార్ రూప్సీరాణి,ఎంఈఓ సురేష్, వెటర్నరీ డాక్టర్ వినయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్,విద్యుత్ శాఖ నుండి మురళి, మిగతాశాఖల అధికారులు పాల్గొనలేదు.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు పరచాలి

- పేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా



**నారాయణపేట ఆగస్టు 17 (జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలని, జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంలో పట్టణ అధ్యక్షులు విజయ్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు పర్చాలి ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో పేద ఆడబిడ్డల పెళ్లిలకు ప్రవేశపెట్టిన లక్షా నూట పదహారు రూపాయల కళ్యాణ లక్ష్మీ షాదిముబారిక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా వాటిని పూర్తిగా నిలిపివేయడానికి ప్రయత్నం చేస్తుందని తిరిగి వాటిని అమలుపర్చలని,తక్షమనే ప్రభుత్వం స్పందించి తిరిగి కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ పథకాలను అమలు పర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. కేసీఆర్ ప్రజలకు తలపెట్టిన పథకాలు రైతు బీమా మిషన్ కాకతీయ వంటి ముఖ్యమైన పథకాలను కూడా రద్దు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు వేపురాములు శరణపల్లి రాములు సుభాన్ రెడ్డి, కాకర్ల నారాయణమ్మ నాదేపల్లి భరత్ చెన్నారెడ్డి సుదర్శన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి గురులింగప్ప బుల్లెట్ రాజు శేఖర్ రెడ్డి పల్ల వెంకట రాములు అప్పీ స్వామి శ్రీనివాస్ రెడ్డి గట్టు రఘు రామ్ రెడ్డి పూడూరు శీను కావాలి వెంకటేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదిక

- ప్రతి సోమవారం మండల పరిషత్‌లో ప్రజావాణి
- పాల్గొన్న తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్



**చిన్నంబావి, ఆగస్టు 17 (జనంసాక్షి):** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో చిన్నం బావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తొలిసారిగా సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలకు సంబంధించిన మూడు దరఖాస్తులను అధికారులకు సమర్పించినట్లు మండల అభివృద్ధి అధికారి ఆదర్శ్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావాణి కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల కోసం వివిధ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రజావాణి ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఇబ్బందులు, గ్రామీణాభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు తదితర అంశాలపై ప్రజలు దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆదర్శ్ గౌడ్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు నిరంతరం కృషి చేస్తారని ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ స్పష్టం చేశారు.

## సమగ్ర శిక్ష అభియాన్ పర్యవేక్షకురాలు సుజాతకు ఉత్తమ ప్రతిభ పురస్కారం



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 17 (జనంసాక్షి):** సమగ్ర శిక్షా అభియాన్ పర్యవేక్షకురాలు సుజాత,80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథి చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్‌లతో ఉత్తమ సూపరింటెండెంట్ ఉద్యోగ ప్రతిభ పురస్కారం అందుకున్న సందర్భంగా సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయ ఉద్యోగులు, అధికారులు ఆమెను ఘనంగా అభినందించారు. డీఈఓ రమేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న వివిధ విద్యా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని డీఈఓ రమేష్ కుమార్ సూచించారు. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ స్కూళ్ల నిర్వహణను మరింత మెరుగుపరిచి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల విద్యా ఫలితాలను మెరుగుపరచడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సుజాతకు లభించిన పురస్కారం ఇతర అధికారులు, ఉద్యోగులకు సైతం స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలను కొనసాగించాలి అడ్డాకుల బిఆర్ఎస్ ధర్నా



**అడ్డాకుల, ఆగస్టు 17(జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని, పెండింగ్ చెక్కులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపుమేరకు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల నాయకుల ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి నిరసన ధర్నా నిర్వహించారు.కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని అడ్డాకుల మండల బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపడుతూ మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు అందాల్సిన ఆర్థిక భరోసాపై అనిచ్చితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు రాష్ట్రంలో వేలాది పేద కుటుంబాలకు అండగా నిలిచాయని పేదల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరిస్తుందని. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు యధావిధిగా కచ్చితంగా కొనసాగాలని అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సర్పంచులు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామాల యువ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి పట్టా అందుకున్న మోహన్ నాయక్



**చిన్న శంకరంపేట, ఆగస్టు 17(జనంసాక్షి):** మారు మూల తండా నుంచి గిరిజన బిడ్డగా పుట్టిన మోహన్ నాయక్ వందేళ్ళ చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ హిందీ డిపార్ట్‌మెంట్ నుంచి ప్రొఫెసర్ షీలా మిశ్రా గారి పర్యవేక్షణలో (సమకాలీన హిందీ నాటకోమె బౌద్ధ దర్శన్) టాపిక్‌లో డాక్టరేట్ (Ph.D) పట్టా సాధించారు. అంచెలంచెలుగా ఎదిగి తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారు. అనంతరం కామారం తండా సర్పంచ్ గా గెలుపొందినంక, మైనంపల్లి రోహిత్, హనుమంత్ రావు సమక్షంలో సర్పంచ్ల పోరం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.

## జలసిరి పనులను పరిశీలించిన స్పెషలాఫీసర్



**చిన్న శంకరంపేట, ఆగస్టు 17(జనంసాక్షి):** చిన్న శంకరంపేట మండలంలోని జలసిరి కింద ఏర్పాటు చేసిన పనుల్లో భాగంగా ఫన్ ఫౌండ్ పనులను మెదక్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ డైరెక్టర్ విజయరావు సోమవారం మండలంలోని సంగాయపల్లి, గవలపల్లి, ప్యాతగడ్డ గ్రామాలలో పర్యటించారు. అదే గ్రామాలలో నిర్మాణం చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, ఐకెపి ఎపిఎం ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

- సర్వసభ్య సమావేశంలో శాఖల వారీగా సమస్యలపై ఆరా....
- పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**చిలప్‌చెడ్, ఆగస్టు17 (జనంసాక్షి):** మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సూచించారు. సోమవారం చిలప్ చెడ్ మండల సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని వివిధ శాఖల అధికారులతో గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, ఆర్ డబ్ల్యూఎస్, నీటిపారుదల, రోడ్లు భవనాలు, విద్యుత్, వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, అటవీ, మహిళా శిశు సంక్షేమం, ఐసీడీఎస్, ఉపాధి హామీ, ఆర్టీసీ తదితర శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన మండలం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో అధికారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నూతనంగా మంజూరైన మండల భవనాలను మండల కేంద్రానికి అనుకూలమైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన యూరియా యాప్‌తో రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, గతంలో మాదిరిగా ప్రైవేటు డీలర్ల ద్వారా సకాలంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరాను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో ప్రశాంత్, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

• ప్రజావాణికి 93 పిర్యాదుల స్వీకరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్ట్ 17(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు సమర్పించారు. ప్రజావాణిలో 93 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి, సంబంధిత దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తున్నందున, వాటి పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

'వ్యసన ముక్త్ భారత్' కోసం అధికారులతో బ్రహ్మకుమారీల ప్రతిజ్ఞ ప్రజావాణి కార్యక్రమం అనంతరం బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వ్యసన ముక్త్ భారత్' ప్రచారంలో భాగంగా జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా బ్రహ్మకుమారీల ప్రతినిధులు మాట్లాడుతూ, వ్యసన ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 కోట్ల మందితో ప్రతిజ్ఞ చేయించాలనే లక్ష్యంతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 6 నుంచి 20వ తేదీ వరకు దాది ప్రకాశ్‌మణి స్మారకార్థం రక్తదాన శిబిరాలు, వ్యసన విముక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మద్యం, పొగాకు, మాదకద్రవ్యాలతో పాటు మొబైల్ ఫోన్, స్క్రీన్ వినియోగం, ప్రతికూల ఆలోచనలు, పనులను వాయిదా వేయడం వంటి అలవాట్లు కూడా వ్యసనాలుగా మారు





తున్నాయని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యసన ముక్త్ మహబూబ్‌నగర్, వ్యసన ముక్త్ తెలంగాణ, వ్యసన ముక్త్ భారత్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**సెన్సస్ వివరాలను ఈ నెల 20లోగా అందించాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

అనంతరం, జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, జిల్లాలో సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ స్టేజ్-1 విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. తదుపరి దశ సెన్సస్ ప్రక్రియలో భాగంగా జిల్లా సెన్సస్ హ్యాండ్ బుక్ కొరకు అవసరమైన సమాచారాన్ని శాఖల వారీగా వివరాలను నిర్దేశిత ఫార్మాట్‌లో సేకరిస్తున్నట్లు చెప్పారు. 31 సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్లు తమ పరిధిలోని వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి ఈ నెల 20లోగా జిల్లా ప్రణాళిక శాఖకు పంపించాలని ఆదేశించారు. సెన్సస్‌కు సంబంధించిన రికార్డులు, ఫైళ్లను భద్రంగా ఉంచాలని సూచించారు. సెన్సస్ ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, డి.ఆర్.డి.ఓ. నర్సింహులు, జిల్లా ప్రణాళిక శాఖ ఇంచార్జి అధికారి బి.నర్సింహులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పాలమూరులో భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

• సర్పాలకు పూజలు చేసిన మహిళలు

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 17(జనంసాక్షి):** శ్రావణ మాసంలో వచ్చే నాగుల పంచమి పండుగను పాలమూరు జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సంతానం, సుఖ సంతోషాల కోసం మహిళలు పెద్ద సంఖ్యలో పుట్టల వద్దకు చేరుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని గ్రామాల్లోని పుట్టలను, ఆలయాల్లోని నాగ విగ్రహాలను శుభ్రం చేసి పసుపు, కుంకుమ, పూలతో అలంకరించారు. పాలతో అభిషేకాలు చేసి, పూలు, పసుపు, కుంకుమ, చందనం సమర్పించారు. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా మహిళలు వరుస క్రమంలో నిలబడి నాగదేవతకు పూజలు నిర్వహించారు. పుట



్టపై పూలమాలలు వేసి, దీపం వెలిగించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పాలు పంటలను కాపాడతాయని, అందుకే రైతులు ప్రత్యేకంగా పూజిస్తారని భక్తులు తెలిపారు. నాగుల చవితి రోజున పొలాల్లో పని చేయకుండా, నాగుపాములను హింసించకుండా ఉండాలని పెద్దలు చెబుతారు. పుట్టలో పాలు పోయడం,



అరటి పళ్లు, పూలు సమర్పించడం ఈ పండుగ ప్రత్యేకత. ఈ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని ప్రధాన ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు భద్రతా ఏర్పాట్లు చేశారు. "మా ఇంట్లో అందరూ బాగుండాలని, పంటలు బాగా పండాలని నాగమ్మను మొక్కుకున్నాం" అని పూజల్లో పాల్గొన్న మహిళలు అన్నారు.

# మండలాల్లోనే ప్రజావాణి.. ప్రజలకు చేరువగా సమస్యల పరిష్కారం

**గోపాలపేట, ఆగస్టు 17(జనంసాక్షి):** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నం.4 ఉత్తర్వుల మేరకు గోపాలపేట మండలంలో ప్రతి సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గోపాలపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి కొనసాగుతుంది. తహశీల్దార్/రెవెన్యూ, వ్యవసాయ, విద్య, వైద్యారోగ్య (PHC), పంచాయతీరాజ్, పోలీస్, సంక్షేమ శాఖలతో పాటు మండల స్థాయి అధికారులు స్వయంగా హాజరై ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నారు. మండలంలోని ప్రజలు వ్యక్తిగత సమస్యలు, గ్రామస్థాయి సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతుల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్జీదారులు తమ సమస్యకు సంబంధించిన దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, ఇతర అవసరమైన ఆధార పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని కోరారు. ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహణతో మండల ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగం మరింత చేరువ కానుంది.

## మండలస్థాయి

# ప్రజావాణిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 17(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో



ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించి,వాటిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మండల స్థాయిలో ప్రజావాణి కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పింఛన్లకు వచ్చిన దరఖాస్తుల వివరాలను కంప్యూటర్ ఆపరేటర్ ను అడిగి తెలు సుకున్నారు.కార్యాలయ కార్య కలాపాలను పారద ర్శకంగా కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో తహసిల్దార్ అమ రేంద్ర కృష్ణ, ఎంపీడీవో విజ యలక్ష్మి, ఎంఈవో బాలాజీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**ధన్వాడ, ఆగస్టు 17 (జనంసాక్షి):** ప్రజా వీరుడు పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ ధన్వాడ మత్స్య పారిశ్రామిక సంఘం, ముదిరాజ్ యువసేన సభ్యులు సోమవారం సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ ప్రజల కోసం పోరాడిన గొప్ప యోధుడని, ఆయన సేవలను స్మరించుకునేలా ధన్వాడలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గ్రామపంచా యతీ తరపున కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం, ముదిరాజ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అండగా నిలిచే నాగభూషణం

• ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జన్మదిన వేడుకలు

**కొల్చారం, ఆగస్టు 17 (జనంసాక్షి):** కొల్చారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సీనియర్ జర్నలిస్ట్ చౌరి నాగభూషణం జన్మదిన వేడుకలను జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాగభూషణానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, చింతల రమేష్, వద్దే రాజు, భూపాల్, ఎండుగుల నవీన్, యాదగిరి, అందనగరం ఏసురత్నం, భాస్కర్, వంశీ, జోగయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, పి సి జోగయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిల్లల రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి ఆదరణ కరువు

• వచ్చినవి నాలుగు దరఖాస్తులే




**పుల్కల్, ఆగస్టు 17(జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లభించలేదు.వివిధ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన కార్యక్రమానికి కేవలం నాలుగు దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఎంపీడీవో లక్ష్మి అధ్యక్షతన అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఆయా సమస్యలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చిన నాలుగు దరఖాస్తుల్లో ఒకటి రెవెన్యూ, మిగతా మూడు పెన్షన్ సంబంధించినవి అర్జీదారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉప తాహసిల్దార్ సతీష్ కుమార్,ఎంపీఓ వెంకటేశ్వర్ రెడ్డి,ఎంఈఓ శంకర్, ఏపీఎం చంద్రశేఖర్, ఏపీవో సంతోష్ కుమార్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్యాంక్ కూల్చివేసి .. కాలువ బాగు చేయండి



**పాపన్నపేట, ఆగస్టు 17 (జనంసాక్షి)** : ప్రజల నుండి మరిన్ని దరఖాస్తుల కొరకు అధికారులు మధ్యాహ్నం 1 గంట వరకు ఉన్నారు. సోమవారం పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని కొడపాక గ్రామంలో శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకును కూల్చివేయాలని, మిన్పూర్ గ్రామంలో అమిన్‌కుంట కింద కాలువ, కల్వర్టు బాగు చేయాలని గ్రామస్తులు అధికారులకు దరఖాస్తులను అందజేశారు. తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,గృహనిర్మాణ,విద్యుత్ ఏఈలు అరుణ్,నర్సింలు, అటవీ, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనపైన అవగాహన



**అల్లాదుర్గం, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన పై సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో గ్రామ సర్పంచ్ గందలి రవికుమార్ సహకారంతో బాల్య వివాహాల నిర్మూలన పైన ఒగ్గు కథ రూపంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని, 18సంవత్సరాలు నిండిన తర్వాతనే అమ్మాయిలకు వివాహాలు చెయ్యాలని 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే అబ్బాయిలకు వివాహాలు జరిపించాలని కోరారు. అమ్మాయి అయిన అబ్బాయి అయినా ఇద్దరిని సమానంగా చూడాలని బడి ఈడు పిల్లలు అందరినీ కచ్చితంగా స్కూల్ కు పంపించాలని సూచించారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే 1098కు కాల్‌చేసి సమాచారం అందించాలని అలాగే మైనర్ బాలలకు బైక్‌లు తల్లిదండ్రులు ఇవ్వరాదని, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ జెండర్ స్పెషలిస్ట్ కవిత, కో ఆర్డినేటర్ వెంకట్, అంగన్వాడి టీచర్ మంజుల, ఆశ వర్కర్, పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం



**చిన్నశంకరంపేట ఆగస్టు 17(జనంసాక్షి):** సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు నిర్వహించిన కార్యక్రమాని కి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొత్తం 10 దరఖాస్తులు అందాయి. దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో దామోదర్ అధికారులు తెలిపారు.

## పొదుపు సంఘం సభ్యుడి కుటుంబానికి ఆర్థిక భరోసా

- **అనారోగ్యంతో మృతి చెందిన సభ్యుడి భార్యకు రూ.80 వేలు**
- **అభయ నిధి, ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద మంజూరు**



**నంగునూరు, ఆగస్టు 17(జనంసాక్షి):** పొదుపు సంఘాల్లో సభ్యత్వం పొందిన కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా సంఘాలు పని చేస్తున్నాయని పురుషుల పొదుపు సంఘాల సమితి అధ్యక్షుడు కదారి తిరుపతి రెడ్డి అన్నారు. సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభయనిధి, ఇన్సూరెన్స్ పథకాలు మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.నంగునూరు గ్రామానికి చెందిన రాగీరు బాలరాజు నంగునూరు పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా కొనసాగుతూ గత ఏప్రిల్ నెలలో అనారోగ్యంతో మృతి చెందారు. సంఘం నిబంధనల ప్రకారం ఆయన నామినీగా ఉన్న భార్య రాగీరు రాజేశ్వరికి మొత్తం రూ.80,000 క్లెయిమ్ మొత్తాన్ని అందజేశారు.

ఇందులో అభయనిధి కింద రూ.10,000లు, ఇన్సూరెన్స్ కింద రూ.70,000లు కలిపి మొత్తం రూ.80,000ను మృతుడి భార్యకు అందించారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత మేరకు భరోసా ఇస్తుందని సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగునూరు పురుషుల పొదుపు సంఘం ఉపాధ్యక్షుడు ఆరె శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు దేవులపల్లి నర్సింగరావు, మల్లేశం, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. క్లెయిమ్ మొత్తాన్ని అందుకున్న రాగీరు రాజేశ్వరి సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుడి మృతితో కుటుంబానికి ఏర్పడిన ఆర్థిక లోటును కొంత మేర పూడ్చేందుకు రూ.80 వేల ఆర్థిక సహాయం అందించడం ద్వారా నంగునూరు పురుషుల పొదుపు సంఘం సభ్యుల కుటుంబాలకు తమ వంతు భరోసాను చాటింది.

## మల్లికార్జున ఖర్గే ను అవమానించిన వైఖరికి నిరసనగా నిరసన ర్యాలీ

- **కాంగ్రెస్ ఎస్సీ సెల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**
- **పాల్గొన్న ఏఐసీ సి అబ్జర్వర్ దీపక్ రాథోర్, జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, నేరెళ్ల శారద,రియాజ్, దుద్దిళ్ల శ్రీనివాస్**

**సంగారెడ్డి ఆగస్టు 18 (జనంసాక్షి):** ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను మరుసటి రోజు 'శుద్ధీకరణ' పేరుతో గంగా జలంతో శుభ్రం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కుల, మత విద్వేషాలతో దేశాన్ని విభజించే ప్రయత్నాలను తిప్పి కొడతామని నాయకులు స్పష్టం చేశారు.

సంగారెడ్డిలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల చర్యలకు నిరసనగా చేపట్టిన ధర్నా కార్యక్రమం లో ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోర్ తో సహా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నేరెళ్ల శారద, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్ , దుద్దిళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐబీ నుండి మొదలుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు, అనంతరం క్యాంప్ ఆఫీస్ పక్కన ఉన్న పూలే, జగజ్జీవన్ రామ్ విగ్రహాల పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . దేశ ఐక్యత, సమగ్రత, సౌహార్దం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడతారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ దీపక్ రాథోర్ మాట్లాడుతూ చంద్ర మండలం కు ప్రయాణిస్తున్న ఈ కాలంలో కూడా బీజేపీ నేతలు దళితుల పట్ల వివక్ష ను చూపిస్తున్నారని ధ్వజమెత్తారు. మల్లిఖార్జున ఖర్గే దళితుడు కావడం వల్లే శుద్ధీకరణ చేశారని, కులం మతం పేరుతో బీజేపీ నాయకులు దేశాన్ని విభజిస్తున్నారని ధ్వజమెత్తారు.




ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు విద్యార్థులు, యువత, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకునేందుకు, పరిష్కారాల కోసం కృషి చేస్తున్నార న్నారు .సమాజంలో ఐక్యత, పరస్పర సౌహార్దం, సామరస్యం కొనసాగాలని ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు .

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది...**

కాంగ్రెస్ 'సంఘటన్ సృజన్' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని ఏఐసీసీ పరిశీలకుడు దీపక్ రాఠోర్ తెలిపారు. మరో 5–7 రోజుల పాటు జిల్లాలో పర్యటించి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేస్తే ఊరుకోం

- **కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరిత చర్యలను మానుకోవాలి**
- **పేదల సంక్షేమంపై దృష్టి పెట్టాలి ప్రభుత్వం**
- **పేదల పుట్టగొట్టే పనులు మానుకోవాలి**
- **కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ యధావిధిగా కొనసాగించాలి**
- **ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మణికరావు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**
- **బిఆర్ఎస్ శ్రేణులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన**
- **అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ పాండుకు వినతి**

**సంగారెడ్డి, ఆగస్టు 18 (జనంసాక్షి):** తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసి రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ పాండుకు వినతిపత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ..**

.హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కేసీఆర్ ఒక మేనమామలా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. దాదాపు 3 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు సుమారు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారు. కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా నిలిచింది" అని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వల్ల పేద కుటుంబాల్లో పెళ్లి భారం తగ్గిందని, అనేకమంది ఆడబిడ్డలు తమ విద్యను కొనసాగించేందుకు కూడా అవకాశం ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలిచిందన్నారు. ఈ పథకానికి జాతీయస్థాయిలో కూడా ప్రశంసలు లభించాయని పేర్కొన్నారు.

కళ్యాణ లక్ష్మి ఏమైంది? షాదీ ముబారక్ ఏమైంది పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ దరఖాస్తుదారులకు ఆర్థిక సహాయం ఎప్పుడు అందిస్తారు? ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం ఎప్పుడు ఇస్తారు?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అనేకమంది లబ్ధిదారులు తమకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సాయం కోసం ఇప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తుందని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.



**ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ...**

"కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఉండకూడదు, ప్రజలకు మేలు జరగకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేసేందుకు కుట్ర చేస్తోంది" అని ఆరోపించారు. ప్రభుత్వం కావాలనే కేసు విషయంలో సరైన విధంగా స్పందించకుండా ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తోందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి అంశం హైకోర్టు పరిధిలో ఉన్న సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణం. పలుమార్లు గడువు లభించినప్పటికీ ప్రభుత్వం కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదు? పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన ఇంత కీలకమైన పథకం విషయంలో ప్రభుత్వం సరైన వాదనలు ఎందుకు వినిపించలేదు?" అని ప్రశ్నించారు.

**మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ...**

ముఖ్యమంత్రి, మంత్రులు లేదా ప్రభుత్వానికి సంబంధించిన కీలక కేసుల్లో ప్రైవేట్ న్యాయవాదుల సేవలు తీసుకునే ప్రభుత్వం, పేద ఆడబిడ్డల హక్కులకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి విషయంలో మాత్రం ఎందుకు సరిగ్గా స్పందించలేదు?" అని ప్రశ్నించారు. ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేసి, ఇప్పుడు హైకోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ పథకాన్ని నిలిపివేసిందని ఆరోపించారు.లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన ఇలాంటి పథకాలను రద్దు చేసే ప్రయత్నాలను అడ్డుకోవడం ప్రతిపక్షంగా మా బాధ్యత. ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆ హామీని అమలు చేయకుండా ఇప్పుడు పేద ఆడబిడ్డలను మోసం చేస్తోంది" అని అన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తే పేద ఆడబిడ్డలు, వారి కుటుంబాలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారు" అని చంటి క్రాంతి కిరణ్ హెచ్చరించారు. కళ్యాణ లక్ష్మి–షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలి.. పేదింటి ఆడబిడ్డల హక్కులను కాపాడాలి.. పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే ఆర్థిక సాయం అందించాలి అని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయిలో ముసాయిదా ఓటరు జాబితా విడుదల

• సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 17(జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ముసాయిదా ఓటరు జాబితాను సోమవారం విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముసాయిదా జాబితాలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా మార్పులు అవసరమైనా సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**జిల్లాలో 11,59,158 మంది ఓటర్లు...**

జిల్లాలో మొత్తం 11,59,158 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. వీరిలో 5,75,067 మంది పురుషులు, 5,84,027 మంది మహిళలు, 64 మంది ఇతర లింగ ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్‌లో 2,08,225, ఆందోల్‌లో 2,22,581, జహీరాబాద్‌లో 2,31,891, సంగారెడ్డిలో 2,04,681, పటాన్‌చెరులో 2,91,780 మంది ఓటర్లు ఉన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు అనర్హుల పేర్లను తొలగించి పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే సవరణ ప్రక్రియ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి అక్టోబర్ 15లోగా పరిష్కరించి తుది ఓటరు జాబితా రూపొందిస్తామని పేర్కొన్నారు. ముసాయిదా జాబితాలు సంబంధిత ఎన్నికల అధికారులు,



సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దార్ కార్యాలయాలు, పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఒక పథకం మాత్రమే కాదు

• ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విప్లవం

**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** కెసిఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని... పథకాలు రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు రద్దు చేస్తారని మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, సిద్దిపేట జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు... కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రద్దు చేసే కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కి నిరసన గా సిద్దిపేట ఆర్ డి ఓ కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీఓ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా తొలగించేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని. రైతులకు కనీసం యూరియా కూడా దొరకడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అసమర్ధ పాలన ను కప్పిపుచ్చుకునేందుకు బి ఆర్ ఎస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తుందని. ఇది కచ్చితంగా ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలు అమలు పరచాలని లేనిపక్షంలో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో చేపడతామని హెచ్చరించారు..కళ్యాణ లక్ష్మి అనేది ఒక పథకం మాత్రమే కాదు.. ఆడబిడ్డలు ఉన్న పేద కుటుంబాల్లో వెలుగులు నింపిన విప్లవం. గ్యారంటీ కార్డులనే గాలికొదిలేసిన ఈ రోజుల్లో మేనిఫెస్టోలో ఇవ్వని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను అమలు చేసిన ఘనత కెసిఆర్ కి దక్కింది. 2014 లో అధికారంలోకి రాగానే తొలి క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్న కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాటు అత్యంత విజయవంతంగా ఈ పథకాన్ని అమలు చేశారు. పేద కుటుంబాలకు పెద్దదిక్కుగా ఆడబిడ్డలకు మేనమామగా రాష్ట్రంలో 15 లక్షల మంది పెళ్లిళ్లు జరిపించి దేశంలోనే సరికొత్త రికార్డును సృష్టించారు.

స్వతంత్ర భారత చరిత్రలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా, ఏ పాలకుడు సాహసించని తరహాలో కేసీఆర్ ఈ విప్లవాత్మక పథకానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ నేలపై పురుడు పోసుకున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు.. దేశంలోని అనేక ఇతర రాష్ట్రాలకు కొండంత స్ఫూర్తినిచ్చాయి. కళ్యాణ లక్ష్మి కింద ఇచ్చే లక్ష రూపాయ తో పాటు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టిన రేవంత్ సర్కార్ మూడేళ్లుగా మోసం చేసింది. మహిళా సంక్షేమంలో భాగంగా అమలుచేసిన కేసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను రేవంత్ రెడ్డి ఇప్పటికే పాతరేశారు. మానవీయ కోణంలో అమలు చేసిన ఒక్కో సంక్షేమ పథకం గొంతు కోస్తున్న రేవంత్ రెడ్డి చివరికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను సమాధి చేస్తున్నాడు.





హైకోర్టులో కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయకుండా కళ్యాణలక్ష్మి పథకాన్ని పూర్తిగా ఎగ్గొట్టేందుకు వేసిన కుట్ర తెలంగాణ ప్రజలకు అర్థమయిపోయింది. గతంలో పెళ్లి టైంలో ఇచ్చిన కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పిల్లలు పుట్టాక కూడా ఇవ్వలేని దుస్థితికి ఈ పథకాన్ని మూడేళ్లుగా దిగజార్చుతూ వచ్చారు.ఇప్పుడు అసలు పెట్టే విధంగా కోర్టు ఇలా భుజంపై తుపాకీ పెట్టి ఈ పథకాలను శాశ్వతంగా నామరూపాలు లేకుండా చేసే దుర్మార్గమైన కుతంత్రాన్ని రేవంత్ సర్కార్ అమలు చేస్తోంది. ఇప్పటికైనా సీఎం రేవంత్ ఈ కుట్రలు మానుకోకపోతే పేద కుటుంబాల్లోని ఆడబిడ్డలు, వారి తల్లిదండ్రుల శాపనార్థాలు ఈ కాంగ్రెస్ సర్కార్కు తగలడం ఖాయం.కెసిఆర్ మానస పుత్రిక అయిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ఎత్తేసే కుతంత్రాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోదు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మభ్యపెట్టి చివరికి లక్ష రూపాయలు అందించే కళ్యాణ లక్ష్మిని కూడా బంద్ చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి అసమర్థతను చూసి తెలంగాణ సమాజం ఆగ్రహంతో రగిలిపోతుంది. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను నిలిపివేస్తే ఈ కాంగ్రెస్ సర్కార్ ను ఆడబిడ్డలు మహిళలు కలిసి బంగాళాఖాతంలో విసిరేయడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ కౌన్సిలర్స్, మండలాల అధ్యక్షులు, గ్రామాల అధ్యక్షులు, యువజన విద్యార్థి, మహిళా నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.కెసిఆర్ పాలన లో సంక్షేమ పథకాల వెలుగులు..నేటి కాంగ్రెస్ పాలన లో చీకట్లు.కెసిఆర్ మానస పుత్రిక అయిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ఎత్తేసే కుతంత్రాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో చూస్తూ ఊరుకోదు.

# ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం చర్యలు

ద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడం, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించడం మెదక్ జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ హామీ ఇచ్చారు.

# వాల్దాస్ ప్రతాప్ గౌడ్ చేరికతో మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ మరింత బలోపేతం

• విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
• కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ ఎక్సైజ్ కాంట్రాక్టర్ వాల్దాస్ ప్రతాప్ గౌడ్



**మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 17(జనంసాక్షి):** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ప్రముఖ ఎక్సైజ్ కాంట్రాక్టర్ వాల్దాస్ ప్రతాప్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మహబూబ్‌నగర్ నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రతాప్ గౌడ్‌తో పాటు బాగన్న గౌడ్ మరియు వారి మిత్ర బృందం కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వాల్దాస్ ప్రతాప్ గౌడ్ తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆయన చేరికతో మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పి. వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సాయిబాబా, సి.జె. బెనహర్, అవేజ్, మైత్రి యాదయ్య, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ రద్దు చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే

• సంక్షేమ పథకాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
• రైతులకు సకాలంలో యూరియా అందించాలి: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**చిలప్ చెడ్, ఆగస్టు 17(జనంసాక్షి):** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన నాటి సీఎం కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా నిలిచారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి ఉపయోగపడుతున్న ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసే ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆరోపించారు. సోమవారం చిలప్ చెడ్ తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీగా రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. పథకాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించినప్పటికీ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు.

పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాలను స్పష్టం చేసి, సంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించాలని సునీతా లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ధర్మారెడ్డి, సర్పంచులు అనిల్, బలవంత్‌రెడ్డి, స్రవంతి, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, విట్టల్, కిషన్‌రెడ్డి, సంగా గౌడ్, మాణిక్యరెడ్డి, భిక్షపతి తదితరులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల

- సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేయాలి
- అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు
- ప్రతి ఓటరూ డ్రాఫ్ట్ జాబితాను తప్పనిసరిగా పరిశీలించాలి
- అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 17 (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సోమవారం విడుదల చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో 910 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనదని అన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హమైన లేదా నిబంధనలకు విరుద్ధంగా నమోదైన ఓటర్ల వివరాలను గుర్తించి సరిచేయడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత, విశ్వసనీయతను పెంచే విధంగా సవరణ ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలో జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) తమ పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్ల వివరాలను సేకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఓటర్ల జాబితా ఆధారంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందజేసి వివరాలను నమోదు చేసినట్లు చెప్పారు. బీఎల్‌ఓలు సేకరించిన వివరాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చడంతో పాటు, ఎన్యూమరేషన్ ఫారాలు, క్షేత్రస్థాయి పరిశీలన, అందుబాటులో ఉన్న ఇతర సమాచారాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను రూపొందించినట్లు వివరించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా ప్రస్తుత ఓటర్ల వివరాలను 2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను కూడా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబ సంబంధాలు, చిరునామాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని పరిశీలించి ప్రస్తుత వివరాలతో సరిపోల్చినట్లు పేర్కొన్నారు.

**6.18 లక్షలకు పైగా ఓటర్లు...**

2026 జూన్ 10 నాటికి నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 880 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 7,31,632 మంది ఓటర్లు నమోదై ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణతో వాటి సంఖ్య 910కి పెరిగిందన్నారు. ఆగస్టు 17న విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం జిల్లావ్యాప్తంగా మొత్తం 6,18,592 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో 3,11,395 మంది పురుషులు, 3,07,182 మంది మహిళలు, 15 మంది ఇతర ఓటర్లు, 579 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు వివరించారు.

**22,669 మంది మృతులుగా గుర్తింపు...**

ఎస్ఐఆర్ సందర్భంగా బీఎల్‌ఓల క్షేత్రస్థాయి పరిశీలనలో 22,669 మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించి అధికారికంగా నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 18,260 మంది ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదని, మరో 20,396 మంది ఓటర్లు రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు లేదా నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలకు తమ ఓటు నమోదును మార్చుకున్నట్లు పరిశీలనలో వెల్లడైందని చెప్పారు.

**సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు...**

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై 2026 ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేని వారు నిర్ణీత గడువులోగా క్లెయిమ్ దాఖలు చేసుకోవాలని సూచించారు. జాబితాలోని ఏదైనా నమోదుపై అభ్యంతరం ఉన్న వారు నిబంధనల ప్రకారం అభ్యంతరం దాఖలు చేయవచ్చని, చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా దరఖాస్తులు సమర్పించాలని ప్రజలను కోరారు. డ్రాఫ్ట్ జాబితాలోని ఏదైనా నమోదుపై అభ్యంతరం వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తులకు ఎన్నికల నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. నోటీసులు అందుకున్న వారు తమ అర్హతకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. సమర్పించిన ఆధారాలను నిబంధనల ప్రకారం పరిశీలించిన అనంతరం తగిన నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

**ప్రతి ఓటరూ జాబితాను పరిశీలించాలి...**

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదలైన నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఓటరూ తమ పేరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పేరు మాత్రమే కాకుండా ఓటరు పేరు, తండ్రి/భర్త పేరు, వయస్సు, లింగం, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు. కుటుంబంలోని అర్హులైన ప్రతి సభ్యుడి పేరు జాబితాలో ఉందో లేదో కూడా పరిశీలించాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ పేరు లేకపోతే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని, వివరాల్లో తప్పులు ఉంటే నిర్ణీత విధానంలో సవరణకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**అక్టోబర్ 19న తుది జాబితా...**

డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై అందిన క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించిన అనంతరం 2026 అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేయడంలో గుర్తింపు పొందిన





రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల, క్లెయిమ్స్, అభ్యంతరాల గడువు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పక్షపాతం లేకుండా పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా చూడటంతో పాటు, ఓటర్ల జాబితా విశ్వసనీయతను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అని కలెక్టర్ అన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, చిరునామా తదితర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల పరిధిలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవి కుమార్, ఎన్నికల డీటీ కల్పన, బీజేపీ తరపున నాగేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తరపున ఎం.డి. హబీబ్, రాజేందర్, చింతల రాజ్‌గోపాల్, వైఎస్సార్‌సీపీ తరపున ఎం.డి. హుస్సేన్, టీడీపీ తరపున డి. బాలకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు నరసింహ, విష్ణు, సీపీఎం తరపున పర్వతాలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా ధోభీ ఘాట్ కు రోడ్డు మార్గం ఏర్పాటు చేయండి

- రజక సంఘం జిల్లా నాయకులు దేవరకొండ విజయ్




**ఖిల్లా ఘనపురం, ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మొదటి ప్రజావాణి కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు దేవరకొండ విజయ్ పాల్గొని అధికారులకు వినతి పత్రం అందజేశారు. ధోభీ ఘాట్ కు తక్షణమే రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఈ వినతి పత్రంపై మండల అధికారులు ఎంపీడీవో విజయ్ సింహా రెడ్డి , తహశీల్దార్ బి. సుగుణ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ధోభీ ఘాట్ ను స్వయంగా పరిశీలించి, రోడ్డు మార్గం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు.

అనంతరం రజక సంఘం జిల్లా నాయకులు విజయ్ మాట్లాడుతూ, సర్వే నంబర్ 6లో సుమారు 30 ఏళ్ల కిందట కుల పెద్దలు ధోభీ ఘాట్ కోసం బావిని తవ్వించారని, రజకులు తమ కులవృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కాలక్రమేణా నీటి సమస్య తలెత్తడంతో, 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5.60 లక్షలతో ధోభీ ఘాట్ నిర్మాణాన్ని చేపట్టిందని గుర్తుచేశారు. ఆ నిధులతో బోరు బావి, గది , బట్టలు ఉతకడానికి అవసరమైన అవుజుల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ధోభీ ఘాట్ కు వెళ్లేందుకు దారి సమస్య ఏర్పడింది అని కావున కాలువ పక్క నుండి సరైన రోడ్డు మార్గం ఏర్పాటు చేసి తమ జీవనోపాధిని కాపాడాలని ఆయన అధికారులను కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి

- ప్రతి గ్రామం నుంచి గౌడ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి
- కొల్హారం మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని)



**కొల్హారం, ఆగస్టు 17 (జనంసాక్షి):** హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై కౌండిన్య ఆరాధ్యుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు కొల్హారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) తెలిపారు. ఈ చారిత్రక కార్యక్రమానికి కొల్హారం మండలంలోని ప్రతి గ్రామం నుంచి గౌడ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు భాగస్వాములు కావాలని వెంకట్ గౌడ్(గజిని) కోరారు.

## మనోపాడు మండలంలో ప్రజావాణి

**మనోపాడు ఆగస్టు 17(జనంసాక్షి):** మనోపాడు మండలస్థాయి కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. భూ సమస్యలు, పెన్షన్లు, తాగునీరు, రహదారులు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి ద్వారా తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

